# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 216 | విశాఖపట్నం | 7-5-2026 గురువారం | చీఫ్ ఎడిటర్ : ఎల్. కృష్ణరావు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 216 | VISAKHAPATNAM | 7-5-2026 THURSDAY | CHIEF EDITOR: L.KRISHNA RAO | Pages:8 | Rate: Rs.5/-



SBI

PATHAKAM NEWS

SCAN & PAY

UPI ID: 44576280686@sbi

BHIM | UPI

yono SBI | BHIM SBI Pay

G Pay | Paytm | Pay



Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram


## ఆంధ్రప్రదేశ్‌లో భారీ పెట్టుబడులకు
# ఎస్ఐపీబీ ఆమోదం



**అమరావతి, పతాకం న్యూస్:** రాష్ట్రాన్ని పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో భారీ అడుగు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 17వ ఎస్ఐపీబీ సమావేశంలో రూ.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఆమోదం తెలపగా, వీటి ద్వారా దాదాపు 39 వేల మందికి ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. విశాఖలో రిలయన్స్ డేటా సెంటర్‌కు గ్రీన్ సిగ్నల్‌తో పాటు శక్తి, పరిశ్రమలు, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో విస్తృత ప్రాజెక్టులు ముందుకు వచ్చాయి. అనుమతుల నుంచి ప్రారంభోత్సవం వరకు ప్రతి దశలో వేగం, పారదర్శకతతో ఏపీకి ప్రత్యేక బ్రాండ్ తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 25 ప్రాజెక్టులకు సంబంధించిన భారీ పెట్టుబడులకు కీలక నిర్ణయాలు తీసుకుంది. విశాఖలో రిలయన్స్ సంస్థ రూ.1,08,010 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్?ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను కూడా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును, తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ప్రతిపాదనలు ఒప్పందాలుగా, ఒప్పందాలు నేలమీద పెట్టుబడులుగా మారాల్సిందేనని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.



## అనకాపల్లి జిల్లాలో
# 'ఉపాధి' కూలీలకు గండి!

- కూలీల పొట్ట కొడుతున్న క్షేత్రస్థాయి యంత్రాంగం!
- మస్టర్లలో మాయాజాలం.. పని చేయని బినామీలకే నిధుల అప్పగింత!
- కూలీల శ్రమ దోపిడీ.. వారం పనికి సగం వేతనమే.. మిగిలినది అధికారుల జేబుల్లోకి!
- చెరువు పనుల్లో కాసుల వేట.. కాగితాలకే పరిమితమైన అభివృద్ధి!

**అనకాపల్లి, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఈ ఏడాది ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఫేస్ ఆథెంటికేషన్' వ్యవస్థ అక్రమార్కులకు వరంగా మారగా, నిజమైన కూలీలకు శాపంగా మారిందనే ఆరోపణ లేకపోలేదు. జిల్లాలోని పలు మండలాల్లో క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది కుమ్మక్కై నిధుల మళ్ళింపునకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉదయం 6 గంటల నుండి 10:30 గంటల వరకు మాత్రమే పని జరుగుతున్న తరుణంలో, ఈ సమయాన్ని కొందరు బినామీలు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఉదయాన్నే వచ్చి ఫోటోలు ఇచ్చి, వెంటనే తమ వ్యక్తిగత పనులకు వెళ్ళిపోతూ.. తిరిగి 10:30 గంటలకు ఫోటో సమయానికి హాజరవుతున్నారు. ఇలా పని చేయకుండానే వేతనాలు పొందుతున్న బినామీ సంస్కృతి వల్ల, రోజంతా కష్టపడి పనిచేసే అసలైన కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది.

?క్షత్రస్థాయిలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు టెక్నికల్ అసిస్టెంట్లు కొందరు.. కూలీల నుంచి వారం వారం వంద రూపాయల చొప్పున వసూళ్లకు పాల్పడుతున్నారని, అలా లంచం ఇవ్వని పక్షంలో వారం అంతా పని చేసినా కేవలం మూడు లేదా నాలుగు రోజుల హాజరు మాత్రమే వేస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా జిల్లాలో జరుగుతున్న చెరువుల పూడికతీత, కాలువల మరమ్మతు పనుల్లో భారీగా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. ఒక చెరువు పనుల నిమిత్తం సుమారు రెండు లక్షల రూపాయల వరకు పేమెంట్లు జరిగిన చోట, కనీసం 80 వేల రూపాయల పని కూడా కానరాకపోవడం ఇక్కడి అవినీతికి అద్దం పడుతోంది.

?అక్రమాలను అరికట్టాల్సిన సోషల్ ఆడిట్ వ్యవస్థ సైతం ప్రహసనంగా మారిందని, తనిఖీలకు వచ్చే అధికారులకు ముడుపులు చెల్లించి తప్పులను కప్పిపుచ్చుతున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ అక్రమ వసూళ్లు మరియు పక్షపాత ధోరణి కారణంగా జిల్లాలో జరగాల్సిన అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో కుంటుపడుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని జిల్లా ప్రజలు మరియు కూలీలు డిమాండ్ చేస్తున్నారు.



2లో

## మంగ్లీ ప్రతిసారి తప్పించుకుంటున్నారు
న్యాయవాది సుబ్బారావు

## ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం..
గవర్నర్‌ను కలిసి విజయ్



2లో



6లో

## డయాబెటిస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి..!

## అభివృద్ధిని అడ్డుకుంటే
# తొక్కిపడేస్తాం: కొల్లు



**కృష్ణా జిల్లా, పతాకం న్యూస్:** బందరు చరిత్ర తిరగరాసేలా అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. బుధవారం బందరులో తాగునీటి పైపులైన్లు, డీడబ్ల్యూఎమ్ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. బందరులోని ప్రతి ప్రాంతానికి రోడ్లు, తాగునీటి సౌకర్యాలు అందించేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆరోపణలు, విమర్శలు తప్ప మాజీ మంత్రి పేర్నినానికి బందరు అభివృద్ధి పట్టదని విమర్శించారు. అభివృద్ధి పనులను (తరువాయి 2వ పేజీలో)

## శ్రీ సిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమకు
# లోకేశ్ శంకుస్థాపన




**తిరుపతి, పతాకం న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామికవాడలో బుధవారం ఉదయం అమెరికాకు చెందిన దిగ్గజ ఎయిర్ కండిషనర్ తయారీ సంస్థ క్యారియర్ ఎసి తయారీ యూనిట్ కు విద్యా, ఐటి శాఖల మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారు. ముందుగా వేదిక ప్రాంగణానికి (తరువాయి 2వ పేజీలో)


పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా.. అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా.. పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS
State Bank of India
A/c No: 44576280686
IFSC:SBIN00021297
DUVVADA BRANCH




7లో

## ఏకలవ్యలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



## అంతర్జాతీయ క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

5లో

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## గ్రామ పంచాయతీలు..

కేంద్ర ప్రభుత్వం గతవారం దేశంలోని గ్రామ పంచాయతీల పని తీరు, అభివృద్ధి కార్యక్రమాలపై "పంచాయితీల అభివృద్ధి ఇండెక్స్" నివేదిక విడుదల చేసింది. పేదరిక నిర్మూలన, మెరుగైన జీవనోపాధి కల్పన, ఆరోగ్య సేవల లభ్యత, మంచి నీటి సదుపాయం, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల అందుబాటు, సామాజిక న్యాయం, సుపరిపాలన తదితర ప్రమాణాల ఆధారంగా గ్రామ పంచాయతీలకు గ్రేడ్లు కేటాయించారు. దేశంలోని మొత్తం 2.59 లక్షలకు పైగా పంచాయతీల స్థితిగతులను విశ్లేషించారు. వాటిలో ఏ ఒక్కటీ "ఏ ప్లస్" గ్రేడ్ సాధించలేకపోవడం మన దేశ పల్లెల దుస్థితికి అద్దం పడుతున్నది. 78 ఏళ్ల స్వతంత్రం అనంతరం కూడా నూటికి 65 శాతం మంది ప్రజలు జీవిస్తున్న గ్రామీణ భారతం దయనీయ స్థితిలో కొనసాగడం ఎంతో ఆందోళనకు గురిచేస్తున్నది. "ఏ" గేడ్ వచ్చిన వాటిని చూస్తే దేశ వ్యాప్తంగా కేవలం 3,635 పంచాయతీలు మాత్రమే ఉన్నాయి. అంటే మొత్తం పంచాయతీలలో కేవలం 1.36 శాతం మాత్రమే! ఈ ప్రమాణాల్లో 60 శాతం బెంచ్ మార్క్ దాటినవి చూస్తే కేవలం 48 శాతం పంచాయతీలు మాత్రమే ఉన్నాయి. దేశంలో 1.23 లక్షల (సగానికి పైగా) గ్రామ స్థానిక సంస్థలు కనీస స్థాయిలో కూడా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించలేక విలవిల లాడిపోతున్నాయి. ఈ లెక్కలు కూడా ప్రభుత్వ పరిశోధనా సంస్థలు స్వతంత్రంగా క్షేత్ర స్థాయిలో సర్వే చేసి విడుదల చేసినవి కాదు. కేవలం రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన వివరాలివి. వీటిల్లో ఎంత వాస్తవికత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇక మన రాష్ట్రంలో పరిస్థితి చూస్తే అత్యంత ఘోరంగా ఉంది. ఎ.పి లో మొత్తం 13,351 గ్రామ పంచాయతీలు న్నాయి. వీటిలో ఏ ఒక్కటి కూడా "ఏ ప్లస్" గ్రేడ్ సాధించలేక పోయింది. కేవలం 591 (4.42 శాతం) పంచాయతీలు మాత్రమే "ఏ" గ్రేడ్‌కు ఎంపికయ్యాయి. మిగిలినవన్నీ బి, సి గ్రేడ్‌లలో ఉన్నాయి. ఇవి కనీస స్థాయిలో కూడా పౌరులకు సదుపాయాలు కల్పించ లేకపోతున్నాయి. ఈ దుస్థితికి కారణం ఏమిటి? త్వరలో భారత దేశం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతుందని కేంద్ర బిజెపి ప్రభుత్వం ఊదరగొడుతున్నది. ఆంధ్ర ప్రదేశ్ కూడా రాబోయే 20 ఏళ్లలో దేశంలో అత్యంత సంపన్నమైన రాష్ట్రంగా మారి 2.4 బిలియన్ డాలర్ల (రూ. 200 లక్షల కోట్లు) ఆర్థిక వ్యవస్థకు చేరుకుంటుందని, స్వర్ణాంధ్ర సాధిస్తామని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం గొప్పలు చెబుతున్నది. కానీ సాధిస్తున్న ఈ అభివృద్ధి, సృష్టిస్తున్న సంపదలో కనీస స్థాయిలో కూడా 65 శాతం పైబడి ఉన్న పల్లె ప్రజల అభివృద్ధికి చేరటం లేదనడానికి నేటి పల్లెల దుస్థితే నిలువెత్తు సాక్ష్యం. తాగడానికి సురక్షిత మంచినీరు, పారిశుధ్యం, మురుగు నీరు పారుదల, కాలువలు, రోడ్లు, వీధి లైట్లు వంటి ఐదారు సదుపాయాలు కూడా కనీస స్థాయిలో కల్పించలేక పంచాయతీలు వెలవెలపోతున్నాయి. బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి డబ్బులు లేని ఆందోళనకర పరిస్థితిలో ఉన్న పంచాయతీలు కోకొల్లలు. దళిత, గిరిజన జనాభా ఉండే పంచాయతీలు, కాలనీల పరిస్థితి అత్యంత దారుణంగా ఉండటంతో పాటు అన్ని రకాల సామాజిక వివక్షతకు గురవుతున్నాయి. కేంద్రం విడుదల చేసిన గణాంకాలే దీనిని ధృవీకరిస్తున్నాయి. ఇక ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలు కూడా పది శాతం పంచాయతీల్లో లేని పరిస్థితి. స్థానిక సంస్థలు అనేవి రాజ్యంగ బద్దంగా ఏర్పడిన పరిపాలనా వ్యవస్థలు. ఇవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అంగాలు కాదు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వలె స్థానిక ప్రభుత్వాలు ఇవి. వీటికి కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వలె కొన్ని అధికారాలు, విధులు, నిధులు, స్వయం పరిపాలనకు రాజ్యాంగ బద్ధత కల్పించబడ్డాయి. కేంద్ర, రాష్ట్రాల దయాదాక్షిణ్యంపై ఆధారపడేవి కాదు. స్థానిక సంస్థలకు కూడా తమ పరిధిలో పరిమిత పన్నుల వసూళ్లు కేంద్ర, రాష్ట్ర పన్నుల ఆదాయాల్లో నిధుల వాటా కల్పించబడ్డాయి. కానీ ఇవేవీ అమలు చేయబడటంలేదు. రాజ్యాంగంలోని షెడ్యూల్ 11లో 29 అధికారాలు, విధులు మూడు దశాబ్దాల క్రితమే గ్రామ పంచాయతీలకు కల్పించబడ్డాయి. కాని, నేటికి కేవలం 10 మాత్రమే బదిలీ చేశారంటే వీటి పట్ల పాలకులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో గ్రామ పంచాయతీలకు రాష్ట్ర బడ్జెట్ నుండి ఒక్క రూపాయి కూడా నిధులు బదిలీ చేయలేదు. పైగా గ్రామ పంచాయతీలకు కేంద్ర ఆర్థిక సంఘం నుండి బదిలీ అయ్యే నిధులను కూడా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నది. గత ఆరు నెలల నుండి కేంద్ర ఆర్థిక సంఘం నిధులు బదిలీ చేయకుండా రాష్ట్ర అవసరాలకు వినియోగించుకుంటున్నది. అంతేగాక గ్రామ పంచాయతీల సొంత పన్నుల ఆదాయాలను రాష్ట్ర ప్రభుత్వాధీనంలో ఉండే సి.ఎఫ్.ఎం.ఎస్ కు తరలించుకుపోతూ వాడుకుంటున్నది. భూములు, భవనాలు, అమ్మకాల కొనుగోళ్లపై వసూలు చేసే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ చార్జీలపై విధించే సర్ చార్జీని కూడా గత రెండేళ్ల నుండి ఇవ్వకుండా దౌర్జన్యంగా రాష్ట్ర ఖర్చులకు దారిమళ్లిస్తున్నది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కింద సుమారు రూ.11,500 కోట్ల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చింది. ఇందులో సర్ చార్జీ (రిజిస్ట్రేషన్ విలువలో 1.5 శాతం చొప్పున) గ్రామ పంచాయతీలకు కనీసం రూ.2300 కోట్లు బదిలీ చేయాలి. ప్రతి మూడు నెలలకు ఒకసారి వీటిని ఇవ్వాలి. కానీ ఇవ్వడం లేదు. వృత్తి పన్ను కూడా గత కొన్నేళ్ల నుండి ఇవ్వడం లేదు. సినరేజి చార్జీలు, మినరల్స్, మైనింగ్‌లపై రాయల్టీ ద్వారా వచ్చే ఆదాయంలో కూడా చట్టబద్ధంగా గ్రామ సంస్థలకు వాటా ఇవ్వాలి. అవి కూడా గత 15 ఏళ్ల నుండి ఇవ్వడం లేదు. ఇటీవల వ్యవసాయ భూములను వ్యవసాయేతర కార్యకలాపాలకు మార్చబడినప్పుడు చెల్లించే నాలా రుసుముల్లో కూడా వాటా ఇస్తామని చెప్పి ఇవ్వడంలేదు. చివరికి గ్రామాల ఆస్తి పన్నును కూడా గుంజుకెళ్తున్నది.

## మంగ్లీ ప్రతిసారి తప్పించుకుంటున్నారు

### న్యాయవాది సుబ్బారావు



**హైదరాబాద్, పతాకం న్యూస్:** మైక్రోఫైనాన్స్ కేసు నుంచి గాయని మంగ్లీ ప్రతిసారి తప్పించుకుంటున్నారని న్యాయవాది సుబ్బారావు ఆరోపించారు. మంగ్లీ, ఆమె సోదరుడు శివపై గద్వాల్, గచ్చిబౌలి, నల్గొండలో కేసులున్నాయన్నారు. దీనికి సంబంధించి వాళ్లు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మైక్రోఫైనాన్స్ కేసు విషయంలో డిజిపి సివి ఆనంద్‌ను కలిశామన్నారు. సిఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తామన్నారు. బాధితులకు డబ్బు చెల్లిస్తే.. కేసులు వెనక్కి తీసుకుంటామన్నారు. మైక్రోఫైనాన్స్ పథకాల పేరిట అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి.. గాయని మంగ్లీ, ఆమె సోదరుడు సహా మరికొంతమంది రూ.కోట్లలో మోసగించారంటూ హిమకాంత్‌రెడ్డి తదితరులు తెలిపారని సికింద్రాబాద్‌కు చెందిన న్యాయవాది సుబ్బారావు ఇటీవల ఆరోపించారు. ఈ విషయం గురించి తెలుసుకునేందుకు మంగ్లీని సంప్రదించగా.. ఆమె బెదిరింపులకు పాల్పడినట్లు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో మంగ్లీ, ఆమె సోదరుడితోపాటు మరో ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగ్లీ సైతం సుబ్బారావుపై అదే పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. తనపై దుష్ప్రచారం చేసి.. సుబ్బారావు ప్రాచుర్యం పొందాలని చూస్తున్నట్లు ఆరోపించారు.

## ట్రాక్టర్‌ను ఢీకొట్టిన భారీ కంటైనర్.. ఆరుగురికి గాయాలు



**తిరుపతి, పతాకం న్యూస్:** ట్రాక్టర్‌ను భారీ కంటైనర్ ఢీకొట్టడంతో ఆరుగురికి గాయాలైన ఘటన బుధవారం తెల్లవారుజామున తిరుపతి జిల్లాలో జరిగింది. తిరుపతి జిల్లా పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి చంద్రగిరి మండలం ముంగిలిపట్టు సమీపంలో దామల చెరువు నుంచి తిరుపతికి ఖాళీ మామిడికాయల బాక్స్ లతో వస్తున్న ట్రాక్టర్ ను బెంగళూరు నుంచి తిరుపతికి వస్తున్న భారీ కంటైనర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో దామలచెరువుకు చెందిన గిరి, శోభ, గోపి, మంజు, డ్రైవర్ చంద్రశేఖర్ కు తీవ్ర గాయాలయ్యాయి. చంద్రగిరి 108 సిబ్బంది క్షతగాత్రులను చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అమరావతి, సీఆర్డీఏ పరిధిలో ఇళ్ల స్థలాలు, పట్టాల సాధనకై ఉద్యమం : సిహెచ్.బాబురావు



**అమరావతి, పతాకం న్యూస్:** అమరావతి, సిఆర్‌డిఏ పరిధిలో ఇళ్ల స్థలాలు, పట్టాల సాధనకై ఉద్యమం చేపడతామని, జూన్‌లో లోకేష్ కార్యాలయం వద్ద ఆందోళనకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు పిలుపునిచ్చారు. బుధవారం గుంటూరులోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో సిహెచ్.బాబురావు మాట్లాడారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి వై నేతాజీ, జిల్లా నేతలు పాశం రామారావు, ఈమని అప్పారావు, బూరుగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిహెచ్.బాబురావు మాట్లాడుతూ .... 12 సంవత్సరాల తర్వాత అమరావతికి కేంద్రం చట్టబద్ధత కల్పించిందన్నారు. ఈ కాలంలో కేంద్రం అమరావతి పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిందని, కేంద్రాన్ని ఒప్పించటంలో కూటమి ప్రభుత్వం మెతక ధోరణితో వ్యవహరించిందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు, పార్లమెంటులో పలు పార్టీలు అమరావతి బిల్లుకు మద్దతు పలికాయన్నారు. అయితే కార్పొరేట్ రాజధాని కాకుండా ప్రజా రాజధాని నిర్మాణం కావాలని వారందరూ కోరుకున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం.. ప్రజలు, పార్టీలు ఇచ్చిన మద్దతును దుర్వినియోగం చేస్తోందన్నారు. ఇష్టారాజ్యంగా అమరావతిలో కార్పొరేట్ సంస్థలకు భూములు కేటాయిస్తూ, రైతులు, కూలీలు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. రాజధాని అందరిదీ కావాలి, అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు. అమరావతి ఆర్ 5 జోన్ లో 50 వేల మంది పేదలకు కేటాయించిన ప్లాట్లను రద్దు చేస్తూ మంత్రివర్గం నిర్ణయించిందని, జీవో 91 విడుదలయ్యిందన్నారు. పేదలకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించకుండా ప్రభుత్వం విస్మరించిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం సెంటు పట్టాలతో సరిపెట్టిందని, రెండు ,మూడు సెంట్లు స్థలం ఇస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం మొండి చేయి చూపిస్తోందన్నారు. ఆర్ 5 జోన్ లో ఇళ్ల స్థలాలకు కేటాయించిన 900 ఎకరాల స్థానంలో, రెండు సెంట్లు స్థలం చొప్పున ప్రత్యామ్నాయంగా 2 వేల ఎకరాలు పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించాలన్నారు. రాజధాని అమరావతి లో నివసిస్తున్న పేదలకు మాస్టర్ ప్లాన్ ప్రకారం ఐదు నుండి 10% ఇళ్ల స్థలాలకు కేటాయించాలి, గృహాలు నిర్మించాలని కోరారు. అమరావతి క్యాపిటల్ రీజియన్ అభివృద్ధి సమాంతరంగా జరగాలన్నారు. ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాలోని 8603 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో, 56 మండలాల్లోని 59 లక్షల జనాభా నివసిస్తున్న ప్రాంతాలతో క్యాపిటల్ రీజన్ డెవలప్మెంట్ అథారిటీను ఏర్పాటు చేశారని తెలిపారు. క్యాపిటల్ రీజియన్ అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదు, నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని అన్నారు.

## ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం..

### గవర్నర్‌ను కలిసి విజయ్



**చెన్నై, పతాకం న్యూస్:** టీవీకే అధినేత విజయ్ తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా, తమిళనాడు కొత్త ముఖ్యమంత్రిగా ఈనెల 7వ తేదీన విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. మంచి ముహూర్తం కావడంతో ఉదయం 10 గంటల నుంచి 11.15 గంటల మధ్య విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 5,000 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి చేసి ఉదయం గురువారం 6 గంటల కల్లా సిద్ధం చేయనున్నట్టు టీఎంకే వర్గాలు చెబుతున్నారు. ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం కావడంతో స్టేడియం వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## రూ.44 కోట్లతో పట్టువస్త్రాల కొనుగోలు.. టీటీడీ బోర్డు కీలక నిర్ణయాలివే



**తిరుమల, పతాకం న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఈ భేటీలో 82 అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తిరుమలలో ఆళ్వార్ కూడలి నుంచి బాలగంగమ్మ కూడలి వరకు భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.4.54 కోట్ల నిధులు మంజూరు చేయాలని నిర్ణయించారు. శ్రీవారి ఆలయ మాడ వీధులు, ప్రధాన రహదారులు, కూడళ్లకు ఆధ్యాత్మిక పేర్లు పెట్టేందుకు పాలక మండలి ఆమోదం తెలిపింది. గోగర్భం డ్యామ్ నుంచి ఫిల్టర్ హౌస్ వరకు రూ.6 కోట్ల వ్యయంతో పైపులైన్లు వేయాలని నిర్ణయించారు. అలాగే ఏపీకి చెందిన ఆప్కో, తమిళనాడుకు చెందిన కో-ఆప్‌టెక్స్ సంస్థల నుంచి రూ.44.2 కోట్లతో పట్టు వస్త్రాలు కొనుగోలు చేయనున్నారు. కోయంబత్తూరులో భూమి స్వాధీనం: తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరులో జీ-స్క్వేర్ సంస్థ టీటీడీ పేరిట రిజిస్టర్ చేసిన 19.49 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు బోర్డు సభ్యులు ఆమోద ముద్ర వేశారు. టీటీడీలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఐడీ కార్డు, లడ్డూ కార్డు మంజూరు, ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్‌ను రూ.3 నుంచి 5 లక్షలకు పెంచనున్నట్లు తెలిపారు.

(మొదటిపేజీ తరువాయి)

## తొక్కిపడేస్తాం: కొల్లు

అడ్డుకుంటే తొక్కి పడేస్తామని కొల్లు రవీంద్ర వార్నింగ్ ఇచ్చారు.గతంలో రోడ్లను కూడా పట్టించుకోలేదని వైసీపీపై మంత్రి విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంతలు లేని మచిలీపట్నాన్ని సాకారం చేశామన్నారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి రూ.28 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించామని తెలిపారు. మచిలీపట్నంలోని అన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. గత ఐదేళ్లు మున్సిపాలిటీ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. గతంలో ఎంపీగా పని చేసిన కొనకళ్ల నారాయణ రావు, ప్రస్తుత ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషితో కేంద్రం నుంచి నిధులు వచ్చాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సమకూర్చి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఇళ్ల నిర్మాణ ప్రాంతంలో ఇనుము దొంగిలించేశారంటూ పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు చూపించమంటే తేలుకుట్టిన దొంగల్లా పారిపోతున్నారని మండిపడ్డారు. మార్కెట్ యార్డులో పెట్టిన ఇనుము పాడైపోతుంటే.. దాన్ని వేరే ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం కోసం వినియోగించడంలో తప్పేముందని ప్రశ్నించారు. తప్పు జరిగితే ఫిర్యాదు చేయాలని.. కానీ అధికారులను బెదిరించడం దుర్మార్గమని మండిపడ్డారు. 2014-19 మధ్య పేదల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్లను గత ఐదేళ్లు లబ్ధిదారులకు అందకుండా పాడుబెట్టారని మంత్రి ఆరోపించారు. కరగ్రహారం లే అవుట్ పేరుతో వైసీపీ నాయకులు పేదల భూములను తక్కువ ధరకు కొని ప్రభుత్వానికి అధిక ధరకు అమ్మి లాభాలు పొందారని వ్యాఖ్యానించారు. ఇళ్లు కట్టుకోవడానికి కూడా పనికిరాని ప్రాంతాల్లో భూ కేటాయింపుల పేరుతో దోచుకున్నారని ఫైర్ అయ్యారు. ఆ లే అవుట్లలో రోడ్లు, తాగునీటి సౌకర్యాలు ఎందుకు ఏర్పాటు చేయలేదని పేర్ని నాని, జగన్ రెడ్డిని ప్రశ్నించారు. పేర్నినాని రోజూ మీడియా ముందుకు వచ్చి చెత్త ఆరోపణలు చేయడం తప్ప అభివృద్ధి కోసం ఒక్క ఆలోచన కూడా చేయలేదని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు.

## లోకేశ్ శంకుస్థాపన

చేరుకున్న మంత్రి లోకేష్‌కు సంస్థ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ ఛైర్మన్, సిఇఒ డేవిడ్ ఎల్ గిట్లిన్ తో కలిసి మంత్రి లోకేష్ క్యారియర్ ఎసి తయారీ పరిశ్రమకు భూమిపూజ చేశారు. అనంతరం సంస్థ ప్రతినిధులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. దేశంలో క్యారియర్ సంస్థ కార్యకలాపాలు ఐదు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్నాయి. హర్యానాలోని గుర్ గ్రామ్ లో తయారీ యూనిట్, హైదరాబాద్ లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ను ఈ సంస్థ కలిగి ఉంది. ఎసి తయారీరంగంలో పేరుగాంచిన క్యారియర్ గ్లోబల్.. రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో శ్రీసిటీలో అత్యాధునిక తయారీ యూనిట్ ను స్థాపించనుంది. ఈ ప్లాంట్ హెచ్వి ఎసి, సంబంధిత ఉత్పత్తులపై పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడమే కాకుండా.. కార్యకలాపాల సామర్థ్యాన్ని, విస్తృతిని పెంచనుంది. శ్రీసిటీ పరిధిలోని ఆరూరు వద్ద ఈ పరిశ్రమకు 39 ఎకరాలను ప్రజా ప్రభుత్వం కేటాయించింది. ఈ కార్యక్రమంలో క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ క్లైమేట్ సొల్యూషన్స్ ఏషియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా ప్రెసిడెంట్ మేకేల్ ఎల్.గియర్టెస్, క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ (క్యారియర్ ఇండియా) మేనేజింగ్ డైరెక్టర్ సుందరేశన్ నారాయణన్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ ఆపరేషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మైక్ డుయిజర్, చీఫ్ పీపుల్ అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నడియా విల్లెనెవ్, శ్రీసిటీ కో-ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాట ఫలితమే 'రైల్వే జోన్' ఏర్పాటు: సీపీఎం

**విశాఖపట్నం, పతాకం న్యూస్:** విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభానికి రైల్వే శాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ స్వాగతిస్తున్నదని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం. జగ్గు నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సిపిఎం, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు మేధావులు , అభివృద్ధి కాముకులు,ప్రజల సుదీర్ఘ పోరాట ఫలితమే ఈ రైల్వే జోన్ అని ఆయన అన్నారు. 2014 ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టం షెడ్యూల్ 13 (8)లో ఇచ్చిన హామీ ప్రకారం ఈ రైల్వే జోన్ ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. కానీ కేంద్రంలో తరువాత అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం కావాలని విశాఖకు ద్రోహం చేస్తూ కాలయాపన చేస్తూ వచ్చిందన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన గత వైసిపి ప్రభుత్వం, నేటి టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వాలు తమ రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చాయని, కానీ సిపిఎం, వామపక్షాలు, ప్రజలు రైల్వే జోన్ సాధన కోసం గత 12 సంవత్సరములుగా సుదీర్ఘంగా పోరాడుతూ వచ్చాయని పేర్కొన్నారు. ఈ ప్రజా పోరాటం ఫలించిందని



పేర్కొన్నారు. రైల్వే జోన్ ఏర్పాటు ప్రకటించినా, విశాఖ ప్రజలకు కేంద్ర మోడీ ప్రభుత్వ ద్రోహం, కూటమి ప్రభుత్వ అవకాశవాదం కొనసాగడం ఆందోళనకరమన్నారు. దేశంలోని టాప్ లోడింగ్ డివిజన్లో వాల్తేర్ రైల్వే డివిజన్ ఒకటి. ఈ డివిజన్లోని కొత్తవలస కిరండూల్ (కేకే లైన్ )అత్యంత కీలకమైనదని తెలిపారు. వాల్తేర్ డివిజన్ 2025- 26 ఆర్థిక సంవత్సరంలో 11598.07 కోట్ల రూపాయలు ఆదాయం సమకూర్చిందని వెల్లడించారు. గత ఆర్థిక సంవత్సరం కన్నా 17% ఆదాయం పెరిగిందని, 2025- 26 ఆర్థిక సంవత్సరంలో 78. 464 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేసిందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం కన్నా సుమారు 17% పెరిగిందని పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి పెరుగుతోందని ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఎగుమతులు, దిగుమతులు పెరుగుతాయని, తద్వారా రాబోవుకాలంలోనూ పెద్ద ఎత్తున ఈ డివిజన్ కు ఆదాయం పెరుగుతుందన్నారు. దేశంలోనే రెండవ ఊటీగా ప్రసిద్ధిగాంచిన ప్రఖ్యాత పర్యాటక కేంద్రం అరకు, బొర్రా గుహలు ఈ కేకే లైన్ పరిధిలోనే ఉన్నాయని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 3 కోట్ల 34 లక్షల మంది పర్యాటకులు, ప్రయాణికుల ద్వారా 881.37 కోట్ల రూపాయల ఆదాయం ఆర్జించిందని పేర్కొన్నారు.

## విశాఖ రైల్వే స్టేషన్ వద్ద సంబరాలు



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో టీడీపీ నాయకులు స్టేషన్ వద్ద సంబరాలు జరుపుకున్నారు. నాయకులు కేక్ కట్ చేశారు. కార్యకర్తలు బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ పెతకంశెట్టి గణబాబు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ సాకారమైందన్నారు. జూన్ ఒకటి నుంచి కొత్త జోన్ అధికారిక కార్యకలాపాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉత్తరాంధ్ర ప్రజల రైల్వే సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయన్నారు. జోన్ ప్రకటించిన తర్వాత ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి భూమి కేటాయించేందుకు గత వైసీపీ ప్రభుత్వం మీనమేషాలు లెక్కించిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అందుకు అవసరమైన 52.2 ఎకరాలను వెంటనే అప్పగించడం జరిగిందన్నారు. జోన్ ఏర్పాటుతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా పారిశ్రామికంగా ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చోడే పట్టాభిరామ్, దక్షిణ నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి సీతంరాజు సుధాకర్, రైల్వే కార్మిక సంఘ నాయకుడు చలసాని గాంధీ, టీడీపీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. గెజిట్ విడుదల చేసి ప్రజల కలను నెరవేర్చిన ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంతి పవన్‌కల్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## అప్పన్న నిర్మల్య చందనం కోసం..



**సింహాచలం, పతాకం న్యూస్:** వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఏడాది పొడవునా పైపూతగా ఉండే చందనానికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఏప్రిల్ 20న చందనోత్సవాన్ని పురస్కరించుకుని అంతవరకు స్వామి పైనున్న చందనాన్ని అర్చకులు తొలగించారు. ఉత్సవం ముగిసిన తరువాత ఏప్రిల్ 27 నుంచి మూడు రోజులపాటు, అదేవిధంగా రెండో విడతగా ఈనెల 3, 4 తేదీల్లో మొత్తం మీద 5,400 ప్యాకెట్ల చందనాన్ని భక్తులకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా విక్రయాలు జరిపారు. విక్రయాలు జరిగాయి. భక్తుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని మూడో విడతగా ఈనెల 11, 12 తేదీల్లో రోజుకు వెయ్యి చొప్పున నిర్మాల్య చందనం విక్రయించాలని నిర్ణయించినట్టు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి జల్లేపల్లి వెంకటరావు మంగళవారం ప్రకటించారు. ఆయా రోజుల్లో ఉదయం ఎనిమిది గంటలకు విక్రయాలు ప్రారంభమవుతాయని, భక్తులు ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని కోరారు. ఒక్కొక్కరికి ఒక్క ప్యాకెట్ మాత్రమే తెలిపారు

## ట్యాంకర్ లారీ ఢీకొని మహిళ దుర్మరణం



**లంకెలపాలెం, పతాకం న్యూస్:** జాతీయ రహదారిపై లంకెలపాలెం కూడలికి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతిచెందారు. ఈ సంఘటనకు సంబంధించి పరవాడ పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి. జీవీఎంసీ 85వ వార్డు పరిధి గంజిపేటకు చెందిన జి.శివపార్వతి (55) వ్యక్తిగత పనిమీద గాజువాక వెళ్లారు. ఆటోలో తిరిగి లంకెలపాలెం చేరారు. ఇంటికి వెళ్లేందుకు నడుచుకుంటూ జాతీయ రహదారి దాటుతుండగా గాజువాక వైపు నుంచి వస్తున్న పెట్రోల్ ట్యాంకర్ లారీ బలంగా ఢీకొన్నది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందారు. భర్త సత్యనారాయణ ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. ప్రస్తుతం ఫార్మా బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. సీఐ మల్లికార్జునరావు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.

## 9న కైలాసగిరిపై త్రిశూలం ఆవిష్కరణ



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** కైలాసగిరిపై నిర్మించిన త్రిశూలం, ఢమరుకాలను ఈ నెల 9వ తేదీన ప్రారంభిస్తామని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ ప్రకటించారు. వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్, సీఈ వినయకుమార్, ఇతర అధికారులతో కలిసి కైలాసగిరిని సందర్శించారు. త్రిశూలం, ఢమరుకం, అక్కడి ప్లాట్‌ఫారం, ఇతర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ ప్రాంతం చుట్టూ సుందరీకరణ పనులు చేపట్టాలని, ఆకర్షణీయమైన మొక్కల పెంపకం చేపట్టాలని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానంతో వంతెనను నిర్మించుకుంటున్న గామస్థులు



**అరకులోయ, పతాకం న్యూస్:** మండలంలోని మాడగడ పంచాయతీ పరిధి మారుమూల మెచ్చగుడ గ్రామానికి వంతెన లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లతరబడి ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయింది. వంతెన లేకపోవడంతో అత్యవసర సమయాల్లో రోగులను ఆస్పత్రికి తీసుకువెళ్లడం కష్టంగా ఉంది. డోలీల్లో తరలిస్తున్నా సకాలంలో వైద్యం అందక చాలా మంది మృతి చెందారు. దీంతో గ్రామస్థులు చందాలు వేసుకుని రూ.10 లక్షలు పోగు చేశారు. వారంతా శ్రమదానంతో వంతెన నిర్మించుకుంటున్నారు. రెండు రోజులుగా రాత్రి వేళ కూడా పని చేసి వంతెనకు శ్లాబ్ వేసేందుకు రాడ్ బెండింగ్ పనులు పూర్తి చేశారు. బుధవారం ఉదయం శ్లాబ్ వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. వీరి సంకల్పాన్ని పలువురు అభినందిస్తున్నారు. అధికారులు స్పందించి గ్రామస్థులకు తోడ్పాటు అందించాలని కోరుతున్నారు.

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



**నక్కపల్లి, పతాకం న్యూస్:** డ్వాక్రా సంఘాల సభ్యులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, బ్యాంకులు ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనీ డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి సూచించారు. మండలంలోని సీహెచ్‌బీ అగ్రహారంలో డ్వాక్రా మహిళలకు జీవనోపాధి ప్రణాళికల రూపకల్పనపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తీసుకున్న రుణాలతో వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. నక్కపల్లి మండలంలో భవిష్యత్తులో పలు పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, వీటిల్లో క్యాంటీన్ల నిర్వహణకు మహిళా సంఘాల సభ్యులు బృందంగా ఏర్పాటు కావాలన్నారు. వీరికి రుణ సదుపాయం అందించి, క్యాంటీన్ నిర్వహణలో శిక్షణ కూడా ఇస్తామని చెప్పారు. సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించాలని, చిరుధాన్యాలతో రకరకాల పిండి వంటలు తయారు చేసి విక్రయించడం ద్వారా ఆదాయం పొందచవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సీసీ రాజు, వీవోఏ శ్రీదేవి పాల్గొన్నారు.

## జనగణన ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి



**పాడేరు, పతాకం న్యూస్:** జిల్లాలో జనగణన ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అధికారులను జాయింట్ కలెక్టర్ టి.శ్రీపూజ ఆదేశించారు. జిల్లాలో రెవెన్యూ అంశాలపై ఆ శాఖాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాటాడారు. ప్రతి ఒక్కరినీ జనగణన ప్రక్రియలో చేర్చాలని, ఓటరు జాబితాల్లో చేర్పులు, మార్పులపై బూత్ స్థాయి అధికారులు శ్రద్ధ పెట్టాలన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 1,400 గ్రామాల్లోని భూముల రీసర్వే ప్రక్రియలను ఈ ఏడాది డిసెంబరు నాటికి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలన్నారు. అన్ని మండలాల్లో జరిగిన రీసర్వే వివరాలను తొలుత సబ్‌కలెక్టర్ కార్యాలయానికి పంపించి రికార్డుల పరిశీలన జరపాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ పూర్తి చేయాలన్నారు. పీజీఆర్‌ఎస్‌లో పెండింగ్ అర్జీలను పరిష్కరించాలని, ఐవీఆర్‌ఎస్ కాల్స్‌లో సీఎం, డిప్యూటీ సీఎంల స్పందన ప్రక్రియలో నాణ్యత, సంతృప్తి శాతాన్ని పెంచాలన్నారు. ఎక్కడైనా ఐవీఆర్‌ఎస్‌లో సంతృప్తికర సేవలు అందని పరిస్థితులుంటే సంబంధిత తహశీల్దార్ ఫైల్‌తో కలెక్టరేట్‌కు హాజరు కావాలన్నారు. జిల్లాలో భూముల మ్యుటేషన్ ప్రక్రియ పక్కగా జరగాలని, ఎటువంటి లోటు పాట్లు ఉండకూడదని ఆమె చెప్పారు. జనన, మరణ ధ్రువపత్రాల జారీలో జాప్యం లేకుండా సకాలంలో జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో ఆదిత్యవర్మ, జిల్లా రెవెన్యూ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు, జిల్లాలోని పదకొండు మండలాలకు చెందిన తహశీల్దార్లు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ శ్రీనివాసరావు ఆత్మహత్య



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** రెండు రోజుల క్రితం అదృశ్యమైన మాజీ కౌన్సిలర్ వర్రి శ్రీనివాసరావు ఆత్మహత్య చేసుకున్నారు. కోటవురట్ల మండలం ఎండపల్లి వద్ద ఏలేరు కాలువలో ఆయన మృతదేహం బయటపడింది. ఇందుకు సంబంధించి ఇతని భార్య, పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న వివరాలిలా వున్నాయి. నర్సీపట్నం మునిసిపాలిటీ పరిధిలోని జోగినాథునిపాలేనికి చెందిన గొర్లి శ్రీనివాసరావు 2014 మునిసిపల్ ఎన్నికల్లో 13వ వార్డు నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 2024 సాధారణ ఎన్నికల తర్వాత జనసేన పార్టీలో చేరారు. ఇతను చాలా కాలం నుంచి జీడిపిక్కల వ్యాపారం చేస్తున్నారు. అయితే వ్యాపారంలో నష్టం రావడంతో ఆర్థిక ఇబ్బందులు పెరిగాయి. ఈ క్రమంలో కోటవురట్ల మండలం ఎండపల్లికి చెందిన ఒక మహిళకు దగ్గరయ్యారు. కొంతకాలం తరువాత ఆమెకు భూమిని రాసి ఇచ్చారు. కాగా రెండేళ్ల క్రితం బైక్‌పై వెళుతూ అగనంపూడి వద్ద డివైడర్‌ను ఢీకొట్టి తీవ్రంగా గాయపడ్డారు. అప్పటి నుంచి ఆరోగ్య సమస్యలు కొనసాగుతున్నాయి. దీనికితోడు అప్పులు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం మూడున్నర గంటల సమయంలో ఇంటి నుంచి కారులో బయలుదేరి బయటకు వెళ్లిన శ్రీనివాసరావు రాత్రి ఇంటికి తిరిగిరాలేదు. సోమవారం మధ్యాహ్నం కుమారుడు సూర్య సెల్ ఫోన్‌కి గూగుల్ లోకేషన్ షేర్ చేసి, 'సారీ.. నేను ఫైనాన్షియల్‌గా ఇబ్బంది పడుతున్నాను. మిమ్మల్ని (కుటుంబ సభ్యులను) ఇబ్బంది పెడుతున్నాను' అని మెసేజ్ పెట్టారు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది, గూగుల్ లోకేషన్ షేర్ చేసిన ఎండపల్లిలో ఏలేరు కాలువ వద్దకు వెళ్లారు. అక్కడ కాలువ గట్టు మీద కారు, చెప్పులు, టవల్, మొబైల్ ఫోన్ కనిపించాయి. ఫోన్ నుంచి చివరి కాల్ గొర్లి నూకలక్ష్మితో మాట్లాడినట్టు వుంది. ఆమెకు ఫోన్ చేయగా.. స్విచ్ఛాఫ్ వచ్చింది. స్థానికులను వాకబు చేయగా.. మధ్యాహ్నం సమయంలో ఒక వ్యక్తి ఫోన్‌లో మాట్లాడుతూ కాలువ గట్టు మీద అటూఇటూ తిరగడం చూశామని, కొద్దిసేపటి తరువాత అతను కనిపించలేదని చెప్పారు. దీంతో కాలువలో దూకి ఆత్మహత్యకు యత్నించి వుంటాడని భావించి గజఈతగాళ్లతో కాలువలో గాలించారు. చీకటిపడే వరకు వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. మళ్లీ మంగళవారం ఉదయం కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నానికి శ్రీనివాసరావు మృతదేహం లభించింది. పోలీసులు వచ్చి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. భార్య రమణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోటవురట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు.. డీజీపీకి సీఎం రేవంత్ ఆదేశాలు



**హైదరాబాద్, పతాకం న్యూస్:** డీజీపీ సీవీ ఆనంద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. తన పర్యటనల సమయంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీని సీఎం ఆదేశించారు. ప్రజలను గంటల తరబడి రోడ్లపై నిలిపివేయొద్దని డీజీపీకి సూచించారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా ఎయిర్‌పోర్టు వద్ద ట్రాఫిక్ జామ్‌పై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాన్వాయ్ కోసం ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎదురుగా వచ్చే వాహనాలను కూడా ఆపి ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ కమిషనర్లతో డీజీపీ సీవీ ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యలపై క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం త్వరలో 'ట్రాఫిక్ బ్యూరో' ఏర్పాటు చేస్తున్నట్లు డీజీపీ ప్రకటించారు. కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్ పూర్తిగా ఆపకుండా సింగిల్ లైన్‌లో వాహనాలు పంపే ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించారు. రద్దీ సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలు ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు డీజీపీ సూచించారు. ఎయిర్‌పోర్టు పరిసరాల్లో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాకాలం ముందు నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బందిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని.. ఔటర్ రింగ్ రోడ్డుపై అక్రమ పార్కింగ్ నివారణపై దృష్టి సారించాలన్నారు. ఐఎస్‌డబ్ల్యూ, సీఎస్‌డబ్ల్యూ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతల విభాగం కూడా ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం అవ్వాలని డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు.

# కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు: మంత్రి సంధ్యారాణి




**పార్వతీపురం, పతాకం న్యూస్:** విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో కార్పొరేట్ సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని మన్యం కళావేదికలో 2026లో జిల్లాలోని పదో తరగతి టాపర్స్‌కు కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సత్కార కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు. అతి? థులుగా ప్రభుత్వ విప్ జగదీశ్వరి, ఎమ్మెల్యే విజయచంద్ర, జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి, ఐటీడీఏ పీవో ఆర్.వైశాలి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలలో నాలుగోసారి జిల్లాకు మొదటి ర్యాంక్ రావడం అభినందనీయమన్నారు. నాలుగోసారి మొదటి స్థానం సాధించి రికార్డు సృష్టించిందన్నారు. మొత్తం జిల్లా నుంచి 10,500 మంది పరీక్షలకు హాజరుకాగా 9 వేల మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అంతేకాకుండా 500 మంది విద్యార్థులు 590పైగా మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు రావ డానికి జిల్లా యంత్రాం గం సాయంతో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రుల కృషి వల్లే సాధ్యమైందన్నారు. మొత్తం జిల్లాలో 216 పాఠశాలలకు గాను 113 పాఠశాలలకు 100శాతం ఉత్తీర్ణత సాధించాయ న్నారు. గత విద్యాసంవత్సరం 93.90శాతం సాధిస్తే ఈ సంవత్సరం 96.07 శాతం అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారన్నారు. 100 రోజుల ప్రణాళిక మంచి ఫలితాన్ని ఇచ్చిందన్నారు. ప్రభుత్వ విప్ జగదీశ్వరి మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఫలితాలు రావడానికి ప్రధాన కారణం ఉపాధ్యాయు లేనని, వారి కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించడం హర్షణీయ మన్నారు. అనంతరం జిల్లాలోని టాఫర్స్‌ను సత్కరించారు. జియ్యంవలస మండలం బీజేపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బడే సృజన 593 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్‌గా నిలిచింది. వీరఘట్టం మండలం తలవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బౌరోతు తరణి, బలిజిపేట మండలం పెదపెంకి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పూసర్ల దుర్గా శిరీష 591 మార్కులతో జిల్లా రెండో ర్యాంక్‌లు సాధించారు. జిల్లాలో టాపర్లుగా నిలిచిన మొత్తం 33 మందిని సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో డీఈవో బ్రహ్మాజీరావు, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు భూ హక్కులు కల్పిస్తున్నాం



**కొత్తవలస, పతాకం న్యూస్:** గత ప్రభుత్వనిర్లక్ష్యం వల్ల రైతులు తమ భూములపై హక్కులు కోల్పోయారని, వారికి మళ్లీ హక్కులు కల్పిస్తున్నామని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. చీడివలస గ్రామంలో రైతులకు ఆమె పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. తహసీల్దార్ రమాలక్ష్మి, దాసరి కార్పొరేషన్ చైర్మన్ పీవీ రత్నాజీ, కొత్తవలస పీఏసీఎస్ అధ్యక్షుడు కోళ్ల వెంకటరమణ, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బొబ్బిలి అప్పారావు, టీడీపీ నాయకులు కనకాల శివ, బంగారు రమేష్, గొంప దుర్గా ఉమేష్, తాజా మాజీ చీడివలస సర్పంచ్ సీహెచ్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

# సంక్షేమం పూర్తిగా అమలు చేయాలని భవన నిర్మాణ కార్మికుల ధర్నా



**కాకినాడ, పతాకం న్యూస్:** భవన నిర్మాణ కార్మికుల 9 సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 2020 ముందటి కార్డులను రెన్యూవల్ చేసి, 2019 నుండి పథకాలకై దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించాలని కోరుతూ ఏపీ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రాక్షన్ వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ కలక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ (డీసీల్) బుల్లిరాణికి వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెక్కల రాజ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఒరుగంటి నందేశ్వరరావు మాట్లాడుతూ 2019 నుండి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బకాయి పెట్టిన 5 కోట్ల పరిహారాలు భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు చెల్లించాలని, 2020 ముందటి గుర్తింపు కార్డులను రెన్యూవల్ చేయాలని, గతంలో బకాయి రుసుముకట్టి కార్మికులు పథకాలు పొందేందుకు అర్హులని ఇచ్చిన 298 జీవోని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం సంక్షేమబోర్డు నిలుపుదల చేసేనాటికి అమలులో ఉన్న ప్రమాద భీమా, తాత్కాలిక అంగవైకల్యం (హాస్పిటలైజేషన్), శాశ్వత అంగవైకల్యం, పిల్లల చదువులు స్కాలర్షిప్ పథకాల ఊసెత్తకుండా ఎన్నికల హామీ అమలు చేసేసామని ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. మార్చి 1 కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రకటన మేరకు కార్మికుని కూతురి వివహ బహుమతి 40 వేలు చెల్లించేలా కార్మికశాఖకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పథకాలు పొందేందుకు కార్మికశాఖ అధికారులు స్థానిక కార్యాలయాల్లో నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అందుకు ఖాళీ పోస్టులను తక్షణం భర్తీ చేయాలని కోరారు.

# మంచిర్యాలలో ఈదురుగాలుల బీభత్సం.. ముగ్గురు రైతుల మృతి



**మంచిర్యాల, పతాకం న్యూస్:** మంచిర్యాల జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. లక్షెట్టిపేట ప్రాంతంలో భారీ ఈదురుగాలుల కారణంగా రేకుల షెడ్డు కూలిపోవడంతో ముగ్గురు రైతులు మృతి చెందారు. మృతులను వెంకటేష్, అభిరామ్, లచ్చన్నగా గుర్తించారు. ఈ ఘటనలో మరో ఆరుగురు రైతులు తీవ్రంగా గాయపడి, వారిని కరీంనగర్ లోని ఆస్పత్రికి తరలించారు. ఈదురుగాలుల ప్రభావంతో జిల్లాలో పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో రాకపోకలు అంత రాయం కలిగాయి. స్థానిక అధికారులు సహాయక చర్యలు చేపట్టి పరిస్థితిని నియంత్రించేందుకు చర్యలు తీసు కుంటున్నారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాద వాతా వరణం నెలకొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇదిలా ఉండగా, మాజీ మంత్రి మరియు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఈ ఘ టనపై స్పందించారు. రైతుల మరణాలపై సంతాపం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు తక్షణ ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సహా యం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో పంటలను సమయానికి కొనడం లేదని ఆరోపిస్తూ, గత మూడు రోజుల్లో వివిధ ప్రాంతాల్లో రైతుల మరణాలు పెరిగాయని ఆయన విమర్శించారు. వెంటనే రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న పంటలను ప్రభుత్వం కొనాలని డిమాండ్ చేశారు.

# అభివృద్ధి బాటలో అల్లూరి స్మారకపార్కు



**గొలుగొండ, పతాకం న్యూస్:** గొలుగొండ మండలం కృష్ణాదేవిపేటలో అల్లూరి సీతారామరాజు సార్మక పార్కు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నది. స్థానిక ఎమ్మెల్యే, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పార్కులో వివిధ రకాల పనుల కోసం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం అల్లూరి స్మారక పార్కు అభివృద్ధికి రూ.1.5 కోట్లు మంజూరు చేసినట్టు ప్రకటించిందే తప్ప ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఇంతవరకు రూ.20 లక్షలతో పార్కులో పలు అభివృద్ధి పనులు జరిగాయి. నాలుగు పగోడాలకు మరమ్మతులు చేశారు. విద్యుత్తు లైట్లు మార్చారు. నడక ప్రదేశాల్లో పాడైన టైల్స్ స్థానంలో కొత్తవి వేశారు. ప్రహరీ గోడ, ప్రవేశ ద్వారానికి మరమ్మతు చేశారు. మొక్కలకు నీటి సదుపాయంతోపాటు నిర్వహణ పనులు చేస్తుండడంతో ఆకర్షణీయంగా తయారయ్యాయి. దీంతో సందర్శకుల రాక పెరిగింది. అల్లూరి స్మారక పార్కులో మరికొన్ని అభివృద్ధి పనులు చేయించడానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూ.15 లక్షలు మంజూరు చేయించారు. ఇందులో రూ.5 లక్షలతో తాగునీటి సదుపాయం కోసం సమీపంలోని మసీదు వద్ద బోరుబావి తవ్వారు. అక్కడి నుంచి 300 మీటర్ల దూరంలో ఉన్న పార్కు వరకు పైపులైన్ వేస్తున్నారు. మరో రూ.10 లక్షలతో అల్లూరి జీవిత చరిత్ర ఆడిటోరియం భవనానికి మరమ్మతులు చేస్తున్నారు. గత ఏడాది అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడుతోపాటు హోం మంత్రి అనిత, ఎంపీ సీఎం రమేశ్, పలువురు ప్రజాప్రతినిధులు ఇక్కడకు వచ్చారు. అల్లూరి స్మారక పార్కు అభివృద్ధికి మీ వంతు సహకారం అందించాలని స్పీకర్ కోరగా.. పార్కులో జిమ్ ఏర్పాటుకు రూ.5 లక్షలు మంజూరు చేయిస్తానని మంత్రి అనిత హామీ ఇచ్చారు. పార్కులో క్యాంటీన్, డైనింగ్ హాల్ నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నుంచి నిధులు కేటాయిస్తానని ఎంపీ రమేశ్ చెప్పారు. కానీ ఇంతవరకు వీరి హామీలు అమలుకు నోచుకోలేదు.


# ఈకేవైసీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి



**సీతానగరం, పతాకం న్యూస్:** రీసర్వే గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న ఈకేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి ఆర్.వైశాలి సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా ఆమె సందర్శించారు. భూముల రీసర్వే పనులు, ఈకేవైసీ నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రింటింగ్‌కు అర్హత పొందిన పత్రాలను నిశితంగా పరిశీలించి లోపాలు లేకుండా చూడాలని తహసీల్దార్ ప్రసన్నకుమార్‌ను ఆదేశించారు. అలాగే పరిశీలన పూర్తయిన, ప్రింటింగ్‌కు సిద్ధంగా ఉన్న పట్టాదార్ పాస్ పుస్తకా లను వెంటనే ప్రింటింగ్‌కు పంపించి రైతులకు సకాలంలో అందజేయాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ఎక్కడా జాప్యం జరగకూడదని, క్షేత్ర స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు.

# 'పల్నాడు'లో భారీ వర్షాలు.. ఆందోళనలో మొక్కజొన్న రైతులు

**పల్నాడు, పతాకం న్యూస్:** పల్నాడు జిల్లాలో బుధవారం ఉదయం నరస రావుపేట, చిలకలూరిపేట పరిసర ప్రాం తాల్లో కుండపోత వర్షం కురవగా, విను కొండ, సత్తెనపల్లిలో కొద్దిపాటి తుంపర వర్షం కురిసింది. అకస్మాత్తుగా కురిసిన వర్షంతో కళ్లాలలో ఆరబోసిన మిర్చి,



మొక్కజొన్న పంటలను కాపాడుకునేందుకు రైతులు పరుగులు తీశారు. జిల్లాలో సుమారు 70 శాతం మొక్కజొన్న పంట ఇప్పటికే అమ్ముడై ఉండగా మరో 15 శాతం అమ్మకానికి సిద్ధంగా ఉంది. ఇంకా 15 నుండి 20 శాతం వరకు నూర్పిడి దశలో ఉన్న పంటపై వర్షం ప్రభావం పడింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకునే కీలక సమయంలో వర్షం కారణంగా తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు కొనుగోలు కేంద్రాలు లేక మరో మద్దతు ధర లేక ఆవేదన చెందుతున్న మొక్కజొన్న రైతుల పరిస్థితి బుధవారం నాటి వర్ష ప్రభావంతో మరింత దయనీయంగా మారింది. మిర్చి చివరి కోత దశలో ఉన్న నేపథ్యంలో కాయ తాలుగా మారి రాలిపోవడం, రంగు మారే పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు.

# ఎయిర్ పోర్టు ప్రతిపాదనను రద్దు చేయాలి



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** మందస కార్గో ఎయిర్ పోర్టు ప్రతిపాదన రద్దు, బలవంతపు భూసేకరణ తదితర డిమాండ్లతో శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు నిరసన దీక్ష నిర్వహించారు. తొలుత స్థానిక పొన్నాడ వంతెన కూడలి నుంచి నిరసన దీక్ష వేదిక వరకు ర్యాలీ చేశారు. కార్గో ఎయిర్ పోర్టు ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాలని, 'కార్గో ఎయిర్ పోర్టు వద్దు... మా భూములు మాకు ముద్దు', బలవంతపు భూసేకరణ ఆపాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. 'ఉద్దానం ఉరుకుతోంది.. పల్లె కదులుతుంది' అంటూ పలువురు కళాకారులు పాటలు పాడి డప్పులు వాయిస్తూ నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొమర వాసు, జోగి అప్పారావు అధ్యక్షతన నిర్వహించిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు మాట్లాడారు. కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో పచ్చని ఉద్దానాన్ని విధ్వంసం చేసి రైతుల బతుకులను ఎందుకు నాశనం చేయాలనుకుంటున్నారో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్గో ఎయిర్ పోర్టు పేరుతో లక్షలాది జీడి, కొబ్బరి, మునగ చెట్లు నరకడం వల్ల వాటిపై ఆధారపడి తరతరాలుగా జీవిస్తున్న వేలాదిమంది రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ 6న చలో ఉద్దానం కార్యక్రమం చేపట్టి రాంపురంలో ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తామని ప్రకటించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావుకు అందించారు.

# పిడుగుపాటుకు నలుగురు దుర్మరణం



**విజయనగరం, పతాకం న్యూస్:** రెక్కాడితే గాని డొక్కాడని కూలి బతుకులు.. ఏరోజు కూలీతో ఆ రోజు బతకాల్సిన బడుగుజీవులు.. పొలం పనులకు వెళ్తేతప్ప పూటగడవని పరిస్థితి ఆ ముగ్గురిది. ఎప్పటిలాగే ఉదయం గెడ్డవలస గ్రామానికి చెందిన మజ్జి సత్తెమ్మ (55). ఆమె తోటికోడలు మజ్జి అప్పలనర్సమ్మ (50), పైల రాము (45) అదే గ్రామానికి చెందిన ముదిలి రామకృష్ణకు చెందిన పొలంలో పనులకు వెళ్లారు. దొండసాగులో గడ్డితీత పనుల్లో నిమగ్నమయ్యారు. ఐదు గంటల సమయంలో చిరుజల్లులు ప్రారంభం కావడంతో పనులు చేస్తున్న ముగ్గురిని ఇంటికి వెళ్లిపొమ్మని రైతు రామకృష్ణ చెప్పాడు. దీంతో ఆ ముగ్గురూ ఇంటిబాట పట్టే క్రమంలో మధ్యాహ్నం భోజనం చేసిన క్యారేజీలు తీసుకునేందుకు సమీపంలోని చెట్టుకిందకు వెళ్లారు. అక్కడికి వెళ్లేసరకి చిరుజల్లులు కాస్త వర్షంగా మారడంతో అక్కడే కాసేపు ఉండిపోవాల్సి వచ్చింది. ఇదే సమయంలో పిడుగు పడడడంతో ఆ ముగ్గురూ అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. మృతిచెందిన మజ్జి సత్తెమ్మ, మజ్జి అప్పలనరశమ్మ తోటికోడళ్లు. సత్తెమ్మ భర్త నరిశింహులు, అప్పలనరశమ్మ భర్త రాజు స్వయానా అన్నదమ్ములు. వీరిద్దరిలో నరిశింహులు కూలీ కాగా రాజు గతంలో మృతి చెందాడు. కాగా పైల రాము భర్త తిరుపతిరావు కూడా కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకువస్తున్నాడు.

# క్రీడలతో మానసికోల్లాసం..

**విజయనగరం, పతాకం న్యూస్:** క్రీడలతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు అన్నారు. నగరంలోని విజ్జీ క్రీడా మైదానంలో సర్ విజ్జీ టీ-20 క్రికెట్ ట్రోఫీని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ముందుగా ఇందులో పాల్గొనున్న 52 జట్లకు సంబంధిం చిన యూనిఫారాలను అందజేశారు. అనంతరం మైదా నంలోకి వెళ్లి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఇరు



జట్లకు మధ్య టాస్ వేసి క్రికెట్‌ను ప్రారంభించా రు. ముందుగా ఆమె బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఆనందపరిచారు. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి!




- పూర్తిస్థాయిలో అందని సేవలు
- రోగులకు తప్పని అవస్థలు
- నర్సింగ్ సిబ్బంది, ఎన్ఎంవోల కొరత

**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** శ్రీకాకుళంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి(జీజీహెచ్ - రిమ్స్)కి నిత్యం వేలాదిగా ప్రజలు అనారోగ్య సమస్యలతో వస్తుంటారు. వారిలో అధికశాతం సామాన్యులు, పేదలే. ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునే స్థోమత లేక, ఇదే మా పాలిట దేవాలయం అనే భావనతో వస్తారు. కాగా ఎంతో నమ్మకంతో ఆసుపత్రికి వస్తున్న రోగులకు.. సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పేరుకే ఇది వెయ్యి పడకల ఆసుపత్రి. కానీ సిబ్బంది సంఖ్య అరకొర మాత్రమే. ప్రభుత్వాలు మారుతున్నా, అధికారులు, నాయకులు ఎన్నిసార్లు ఆసుపత్రిని సందర్శిస్తున్నా పరిస్థితిలో మార్పు లేకపోవడం గమనార్హం. జీజీహెచ్‌లో 650 మంది స్టాఫ్‌నర్సులు ఉండాలి. ప్రస్తుతం 382 మాత్రమే పనిచేస్తున్నారు. అందులోను మరో 16 మందిని డేటా ఎంట్రీ ఆపరేటర్ల విధులకు కేటాయించారు. దీంతో రోగులకు అందించే సేవల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రత్యేకంగా అత్యవసర సేవలు, స్త్రీ, ప్రసూతి విభాగం, శస్త్రచికిత్సల విభాగాలు సిబ్బంది కొరతతో సతమతమవుతున్నాయి. ప్రతీ నెల కనీసం 35వేల మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారు. అలాగే ఇన్ పేషేంట్లుగా సుమారు 2,700 మంది చేరుతున్నారు. అరకొర సిబ్బందితో రోగుల సంరక్షణ, మందుల పంపిణీ, అత్యవసర సేవలు పూర్తిస్థాయిలో ఎలా అందుతాయో అధికారులు, నాయకులు ఆలోచించాలి. రోగులను వార్డులకు, శస్త్రచికిత్స, ఎక్స్‌రే, స్కానింగ్ గ దులకు తీసుకెళ్లడం వంటి సేవలు అందించే ఎన్ఎంవోల కొరత వెంటాడుతోంది. అత్యవసర చికిత్సల కోసం అంబులెన్స్‌లో వచ్చే రోగులను స్ట్రెచర్‌పై తీసుకువెళ్లేందుకు కూడా తగినంత సిబ్బంది లేరు. దీంతో రోగుల బంధువులు, సహాయకులు అవస్థలు పడుతున్నారు. ఆసుపత్రి నుంచి మృతదేహాలను మార్చురీకి(శవాగారం) తరలించేందుకు కూడా సిబ్బంది లేకపోవడం అత్యంత విచారకరం. షిఫ్ట్‌కు కనీసం ఇద్దరు చొప్పున.. రోజుకు ఆరుగురు సిబ్బంది అవసరం. కానీ ఒక్కరు మాత్రమే ఉన్నారు. ఆ ఒక్కరు 24 గంటలు ఎలా సేవలందించగలదో ఆ దేవుడికే తెలియాలి.

ప్రతీ ఆసుపత్రిలో జనరల్ డ్యూటీ అటెండెంట్స్ ఉంటారు. వీరు ఎక్కడ ఏ అవసరం ఉన్నా అన్ని రకాల సేవలకు సిద్ధంగా ఉంటారు. జీజీహెచ్‌కు సంబంధించి 30 మంది ఉండాలి. కానీ ఈ ఆసుపత్రిలో ఒక్క జీడీఓ ఉద్యోగి లేకపోవడం గమనార్హం. జీజీహెచ్‌లో వెయ్యి పడకలు ఉండగా.. దోబీ కేవలం ఒక్కరే ఉన్నారు. వివిధ వార్డుల్లో రోగులు వాడిన దుప్పట్లు, బ్లాంకెట్లు, దిండు కవర్లు, ఆపరేషన్ థియేటర్లలో దుస్తులు, మొదలైన వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ఎలా? అని అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఏళ్లు గడుస్తున్నా సరే దోబీలను నియమించడం లేదు. ఆసుపత్రిలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గతంలో చిన్నపిల్లల వార్డు, రిమ్స్ కళాశాలలో, అలాగే గత నెల 16న రేడియాలజీ విభాగంలో ప్రమాదాలు జరిగి కంప్యూటర్లు, ఫ్యాన్లు, ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి. ఈ ఆసుపత్రిలో 25 మంది ఎలక్ట్రీషియన్లు ఉండాలి. కానీ ముగ్గురు మాత్రమే ఉన్నారు. అందులోను ఒకరు దివ్యాంగుడు కావడం గమనార్హం. ఆసుపత్రిలో మూడు షిఫ్టుల్లో శస్త్రచికిత్సలు నిర్వహిస్తుంటారు. 20 మంది అనస్థీషియా టెక్నీషియన్స్ అవసరం కాగా.. కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారు. థియేటర్ అసిస్టెంట్ల కొరత తీవ్రంగా ఉంది. మినిస్టీరియల్ సిబ్బంది 50 మందికిగాను ఆరుగురు మాత్రమే ఉన్నారు. 7 లిఫ్ట్‌లకు ఒక్కరే ఆపరేటర్. ఆసుపత్రికి ఫైర్ సేఫ్టీ అధికారి, సిబ్బంది లేనే లేరు. సంవత్సరాల కొద్దీ ఆసుపత్రిలో ఇవే పరిస్థితులు కొనసాగుతున్నా పట్టించుకున్న నాథుడు కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి, పూర్తిస్థాయిలో సిబ్బంది నియామకానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## సుప్రీంకోర్టులో పెరగనున్న జడ్జీల సంఖ్య.. కేబినెట్ గ్రీన్ సిగ్నల్



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేసుల భారాన్ని తగ్గించి, సత్వర న్యాయం అందించే లక్ష్యంతో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) మినహా మిగతా జడ్జీల సంఖ్యను 33 నుంచి 37కు పెంచనుంది. ఈ మేరకు "సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ బిల్లు, 2026"కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం ఆమోదం తెలిపింది. న్యాయమూర్తుల సంఖ్య పెంపు ద్వారా సుప్రీంకోర్టు పనితీరు మెరుగుపడుతుందని, పెండింగ్ కేసుల విచారణ వేగవంతమవుతుందని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. దీనివల్ల కక్షిదారులకు సకాలంలో న్యాయం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. పెంచిన జడ్జీల జీతభత్యాలు, సిబ్బంది ఖర్చులు, ఇతర మౌలిక సదుపాయాల వ్యయాన్ని భారత సంఘటిత నిధి నుంచి భరించనున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(1) ప్రకారం పార్లమెంటు చట్టం ద్వారా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను నిర్ణయించే అధికారం ఉంది. ఈ నేపథ్యంలో 1956 నాటి చట్టాన్ని సవరించడం ద్వారా ప్రభుత్వం ఈ మార్పులు చేస్తోంది. గతంలో కూడా పలుమార్లు జడ్జీల సంఖ్యను పెంచారు. చివరిసారిగా 2019లో జడ్జీల సంఖ్యను 30 నుంచి 33కి పెంచారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టనుంది.

## పోలవరం ఓటీఎస్ పెంపు



**అమరావతి, పతాకం న్యూస్:** పోలవరం ప్రాజెక్టు పరిధిలో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ఎంచుకున్న నిర్వాసిత కుటుంబాలకు ఇచ్చే మొత్తాన్ని పెంచారు. ఈ మేరకు జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాదు మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ప్రభావిత ప్రాంతమైన తాడువాయి ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో నివాసం ఉండబోయే గిరిజనేతర కుటుంబాలు, ప్రస్తుత నిర్మాణ ఖర్చుల దృష్ట్యా తమకు అందజేస్తున్న రూ. 3.85 లక్షల సహాయాన్ని పెంచాలని ప్రభుత్వాన్ని కోరారని ఉత్తర్వుల్లో తెలిపారు. ప్రస్తుతం ఉన్న స్వయం నిర్మాణ సహాయం (రూ. 2.85 లక్షలు), స్థలం కొనుగోలు నిధి (రూ. 1.00 లక్ష) పాత ధరల (2017-18) ప్రకారం ఉన్నాయని, అవి ప్రస్తుత ధరలకు సరిపోవని జిల్లా కలెక్టర్ కూడా ప్రభుత్వానికి నివేదించారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిర్మాణ ఖర్చులు, భూమి విలువ గణనీయంగా పెరిగిన నేపథ్యంలో పరిహారాన్ని పెంచుతున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న గృహ నిర్మాణ వ్యయాన్ని యూనిట్కు రూ. 2.85 లక్షల నుండి రూ. 3.57 లక్షలకు పెంచారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలలో ఉండటానికి ఇష్టపడకుండా, బయట నివాస స్థలాన్ని కొనుగోలు చేయాలనుకునే నిర్వాసిత కుటుంబాలకు ఇచ్చే మొత్తాన్ని రూ. 1.00 లక్ష నుండి రూ. 2.00 లక్షలకు పెంచారు. గతంలో స్వయం నిర్మాణ ఆప్షన్లు కేవలం గిరిజనేతర కుటుంబాలకు మాత్రమే ఉండేవని, పెంచిన వ్యవయాన్ని గిరిజన కుటుంబాలకూ వర్తింపచేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## సీఎం వస్తున్నా.. ఇంత నిర్లక్ష్యమా?



**నరసన్నపేట, పతాకం న్యూస్:** 'సీఎం చంద్రబాబు నాయుడు వస్తున్నారని తెలిసినా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా? కనీసం యాక్షన్ ప్రణాళిక రూపొందించరా?' అంటూ నరసన్నపేట పంచాయతీ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో వెంకటేష్ ప్రసాద్, ఈవో ద్రాక్షాయణిపై కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నరసన్నపేటలో ఈ నెల 16న సీఎం చంద్రబాబునాయుడు పర్యటించనున్నారు. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంతో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డితో కలిసి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పారిశుధ్య నిర్వహణ, హెలీప్యాడ్, సీఎం చంద్రబాబు స్థానికులతో మాట్లాడేందుకు వీలుగా రచ్చబండ ఏర్పాటు తదితర విషయాలపై చర్చించారు. కాగా ఇప్పటివరకూ యాక్షన్‌ప్లాన్ రూపొందించక పోవడంతో ఎంపీడీవో వెంకటేష్ ప్రసాద్, ఈవో ద్రాక్షాయణిపై కలెక్టర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రిని ఏ వీధికి తీసుకెళ్తారు. ఎలా తీసుకెళ్తారు. డంపింగ్‌యార్డులో పరిస్థితి.. పట్టణంలో పారిశుధ్య నిర్వహణ తదితర విషయాలపై సమాధానాలు ఇవ్వకపోవడంతో కస్సుబుస్సు లాడారు. సీఎం పర్యటన ఏర్పాట్లలో నిర్లక్ష్య ధోరణి సరికాదన్నారు. ఇలా అయితే ఈ విషయం సీఎం చంద్రబాబు నాయుడు దృష్టిలో పెడతానని, అధికారులు సరిగా పనిచేయడం చెప్తానని పేర్కొన్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని.. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. 'పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. కాలువలు శుభ్రం చేయాలి. ఇంటింటికీ తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాల'ని ఆదేశించారు. భద్రత అంశాలపై ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డితో చర్చించారు. అనంతరం డంపింగ్ యార్డు, ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాన్ని పరిశీలించారు.

# అంతర్జాతీయ క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్



**అనంతపురం, పతాకం న్యూస్:** అంతర్జాతీయ క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టును అనంతపురం పోలీసులు రట్టు చేశారు. బెట్టింగులకు పాల్పడుతున్న నిందితులను అరెస్టు చేసి నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పి జగదీష్ మీడియాకు వెల్లడించారు. ఫిలిప్పియన్ దేశం కేంద్రంగా ఆన్ లైన్ గేమింగ్ ద్వారా పదిమంది నిందితులు ఆన్‌లైన్ బెట్టింగ్‌ను నిర్వహిస్తున్నారు. ముఠాలో కీలక సభ్యుడైన శివ తన కార్యకలాపాలను భారతదేశంలో నిర్వహించడానికి పదిమంది ముఠా సభ్యులను ఏర్పాటు చేసుకున్నాడు. వారి ద్వారా మ్యూల్డ్ అకౌంట్ లు, పాస్ బుక్ లు, సిమ్ కార్డులను సేకరిస్తారు. గత మూడు సంవత్సరాల నుంచి డ్రీమ్ ప్లే వన్ యాప్ ద్వారా ఆన్ లైన్ క్యాసినో, రోలెంట్, డ్రాగన్, క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతూ అక్రమ సంపాదనకు తెర లేపారు. ఇందులో భాగంగానే శివ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కళ్యాణదుర్గానికి చెందిన తలారి మధు ను పరిచయం చేసుకున్నాడు. ఆన్ లైన్ బెట్టింగు నిర్వహణకు సహకరిస్తే బెట్టింగ్ లో వచ్చే అమౌంట్ లో 40 శాతం నగదు ఏజెంట్లకు అకౌంట్ల లో జమ చేస్తానని నమ్మించాడు. దీనికి మధు అంగీకరించారు. స్థానికంగా ఉన్న వేపరాళ్ల మహమ్మద్, షేక్ బాబ్జాన్, రోషన్ వలి, శ్రీనివాసులు, తిమ్మయ్యలను జత చేసుకుని ముఠాగా ఏర్పడ్డారు. వీరందరూ కలిసి డ్రీమ్ ప్లే వన్ యాప్ ద్వారా ఆన్ లైన్ బెట్టింగులకు పాల్పడ్డారు. ఫిలిప్పీన్స్‌లో ఉంటున్న శివతో మధు క్రియాశీలకంగా పనిచేస్తున్నాడు. ఆన్‌లైన్ గేమింగ్ లో నగదు లావాదేవీల కోసం సుమారు 70 మంది స్థానికుల ద్వారా వివిధ బ్యాంకుల్లో ఖాతాలు తెరిపించి పాస్ బుక్‌లు తయారు చేయించారు. ఖాతా ఉన్న వ్యక్తులకు పదివేలు ఇవ్వడంతోపాటు ఫోన్ పే లావాదేవీల కోసం ఇతరుల పేర్ల మీద సిమ్ కార్డులు తీయించి ఢిల్లీలోని ముఠా సభ్యుల ద్వారా ఫిలిపిన్స్ లో ఉన్న శివకు చేరవేశారు. ప్రస్తుతం ఐపిఎల్ క్రికెట్ పోటీలు జరుగుతున్న నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్‌పై పోలీసులు నిఘా ఉంచారు. ఈ నేపథ్యంలో ఈనెల 4న కళ్యాణ దుర్గం పట్టణంలోని సిద్ధప్ప వంకలో ఓ ఇంటిని పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో తలారి మధు తో పాటు తొమ్మిది మంది ముఠా సభ్యులు బృందంగా ఏర్పడి ఆన్‌లైన్ బెట్టింగులకు పాల్పడుతుండడంతో పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో కళ్యాణదుర్గంకు చెందిన తలారి మధు, వేప రాళ్ల మొహమ్మద్, షేక్ బాబ్జాన్, రోషన్ వలి, మా కోడి శ్రీనివాసులు, కంబదూరు మండలం జల్లిపల్లికి చెందిన తిమ్మయ్య, ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంకు చెందిన పవన్ కుమార్, తెలంగాణ రాష్ట్రం సూర్యాపేటకు చెందిన కిరణ్, జగిత్యాలకు చెందిన రాపాక ప్రశాంత్, విజవాడకు చెందిన మణికంఠ రాజు ఉన్నారు. వారి నుంచి రూ. 19,70,500 నగదు, ఎక్స్ యు కారు, నాలుగు బైకులు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## స్విమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**తిరుపతి, పతాకం న్యూస్:** రెండేళ్లుగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం... అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ ... కాళ్లు అరిగేలా పొట్ట చేత పట్టుకొని తిరుగుతున్న స్విమ్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, ఛైర్మన్ బిఆర్ నాయుడు ముందుకు రావాలని, వారు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. తిరుపతి నగరం కపిల్ తీర్థం రోడ్డులోని టిటిడి పరిపాలన భవనం ఎదుట స్విమ్స్ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ అధికారులు తమను శానిటేషన్ హోదా నుంచి తప్పించి వార్డు బాయ్ లుగా గుర్తించాలని చేస్తున్న పోరాటాన్ని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తాము చేస్తున్న పోరాటం న్యాయమైనదని ప్రస్తుత కలెక్టర్, ఎస్పీ, ఆర్డిఓ, స్విమ్స్ డైరెక్టర్ ఎనిమిది విభాగాల ఉన్నతాధికారులు ప్రకటించారని, మూడు నెలల్లో సమస్యను పరిష్కరిస్తామని, వేతనాలు పెంచుతామని, శానిటేషన్ హోదాను రద్దు చేస్తామని హామీని ఇచ్చారని గుర్తు చేశారు. పది నెలలు పూర్తవుతున్నా అమలు చేయకపోవడంతో అనివార్యమై గత 68 రోజులుగా ఎర్రటి ఎండల్లో రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారని అన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ నాలుగు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామన్న ఇఒ సైతం కార్మికుల గోడును పట్టించుకోవడం లేదన్నారు.

ఈ నెల 6వ తేదీన జరిగే బోర్డు సమావేశంలోనైనా ఈ సమస్యకు ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుబ్రహ్మణ్యం, ఎస్.జయచంద్ర, మాధవ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మారితే మా గతేమిటి..?

### భూసమీకరణ ప్రజాభిప్రాయ సేకరణ సభలో రైతులు




**గుంటూరు, పతాకం న్యూస్:** భూములివ్వాలని ప్రభుత్వం బలవంతం చేయొద్దని, 2029లో ప్రభుత్వం మారితే మాగతేమౌతుందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం పెదపరిమిలో రెండవ విడత భూసమీకరణ నోటిఫికేషన్‌పై సిఆర్‌డిఏ డిప్యూటీ కలెక్టర్లు టి.రాధిక, గూనయ్య ఆధ్వర్యంలో 'బహిరంగ విచారణ, అభ్యంతరాల పరిగణన' సభ నిర్వహించారు. ఈ నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో నెలలోపు ప్రజాభిప్రాయ సేకరణ చేసి అభ్యంతరాలు, సలహాలు, సూచనలు తీసుకోవాల్సిన దృష్ట్యా సభ జరిగింది. రెండవ విడత భూసమీకరణలో భూములిచ్చిన రైతులకు కౌలు రూ.40 వేలు, రైతు కుటుంబానికి రూ.1.50 లక్షల రుణమాఫీ చేసేలా జిఒలు వచ్చినట్లు అధికారులు చెప్పారు. ప్లాట్ల గజాలు మాత్రం తొలివిడత భూములిచ్చిన రైతులకు ఇచ్చినట్లు గానే 1250 గజాలు ఇస్తారని చెప్పగా రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. భానుప్రకాశ్, కె.కృష్ణార్జునరావు, మాధవరెడ్డి, సరిపూడి సాంబశివరావు మరికొంతమంది రైతులు మాట్లాడుతూ పదేళ్ల క్రితం భూములిచ్చిన రైతులకు ఇచ్చిన మాదిరిగా 1250 గజాలు నివాస, వాణిజ్య ప్లాట్లు ఇస్తామనడం అన్యాయమని అన్నారు. అప్పుడు పాల ప్యాకెట్ ధర ఎంత? మీ జీతం ఎంత? ఇప్పుడెంత? నారాయణ, చైతన్య కళాశాలల్లో ఫీజులు అప్పుడెంత? ఇప్పుడెంత? అని ప్రశ్నించారు. హద్దూ అదుపూ లేకుండా త్యాగం చేసుకుంటూ పోవాలా.. అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపి, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఏటా జీతాలు పెంచుకుంటున్నారుగా అని నిలదీశారు. రూ.50 వేల కౌలు, ప్లాటు 1500 గజాలు, రుణమాఫీ రూ.3 లక్షలు ఇవ్వాలని, ఆరునెలల్లో ప్లాట్లు అభివృద్ధి చేసి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ప్లాట్లు ఎక్కడిస్తారో చెప్పాలన్నారు. గ్రామంలో ఆరు వేల ఎకరాలుందని, గుంతల్లో, విద్యుత్ లైన్‌ల కింద భూములున్నవాళ్లు, భూములు కొన్నవాళ్లు ల్యాండ్ పూలింగ్‌లో భూములిస్తారని, మిగిలిన వారు ఇవ్వకపోతే ప్లాట్ల అభివృద్ధి సంగతేమిటని ప్రశ్నించారు. త్వరగా భూములిస్తే అభివృద్ధి చేస్తారని అధికారులు చెప్పారు. ఇప్పటి వరకు ఎన్ని ఎకరాలిచ్చారని రైతులు అడగగా 200 ఎకరాలు ఇచ్చారని చెప్పారు. ఈ ఏడాది పంటలు పండించాలా..? వద్దా? అని అడిగగా సమాధానం చెప్పలేదు. భూమిలేని వ్యవసాయ కార్మికులు రెండువేల మంది ఉన్నారని, వారికి అమరావతి నెలవారీ పింఛను రూ.10 వేల చొప్పున ఇవ్వాలని రైతులు కోరారు. గ్రామంలో రోడ్లు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఇష్టపూర్వకంగా భూములిస్తే తీసుకోవాలే తప్ప ఫోన్‌లు చేసి బలవంత పెట్టొద్దన్నారు. డిప్యూటీ కలెక్టర్ రాధిక సమాధానమిస్తూ రెండవ విడత భూసమీకరణ నిమిత్తం నోటిఫికేషన్ విడుదల చేసిన దృష్ట్యా ఫోన్‌లు చేసి సమాచారం చెబుతున్నామే తప్ప భూములివ్వాలని ఎవర్నీ బలవంతం చేయడం లేదన్నారు.

## యూట్యూబ్‌లో చూసి భార్యను చంపిన భర్త



**కడప, పతాకం న్యూస్:** కడప జిల్లా ప్రొద్దుటూరులో వివాహిత పద్మజ అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. కేసుకు సంబంధించిన వివరాలను ప్రొద్దుటూరు ఎఎస్‌పి విబూ కృష్ణ మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. నిందితుడు, భర్త కిరణ్‌కుమార్‌ను అరెస్టు చేసి విచారించగా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. భార్య లావుగా ఉండటంతోపాటు, తనను నిత్యం అనుమానిస్తోందన్న కారణంతో ఆమె హత్యకు నిందితుడు ప్రణాళిక రచించాడు. భార్యను సులువుగా చంపడం ఎలా..? అని యూట్యూబ్‌లో శోధించాడు. రూ.80 వేలు ఖర్చు చేసి హైదరాబాద్ నుంచి కొరియర్ ద్వారా విషాన్ని ప్రొద్దుటూరు తెప్పించాడు. గత నెల 29న పాలకోవాలో విషం కలిపి భార్యకు ఇవ్వడంతో ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లారు. అనంతరం ఆమె ముఖంపై దిండుతో అదిమిపెట్టారు. చనిపోయింది అని నిర్ధారించుకున్న తర్వాత ఆమెను ఆస్పత్రికి తీసుకువెళ్లాడు. శరీరంపై ఎలాంటి గాయాలు లేకుండానే మృతురాలు చనిపోవడంతో పోలీసులు అనుమానించారు. భర్త ప్రవర్తనలో అనుమానం రావడంతో అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఎఎస్‌పి తెలిపారు.

## అగ్నిమాపక అధకారి ఆకస్మిక తనిఖీ

**అన్నమయ్య జిల్లా, పతాకం న్యూస్:** పీలేరులో అన్నమయ్య జిల్లా అగ్నిమాపక అధికారి వి. ఆదినారాయణ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా బుధవారం ఆయన స్థానిక జివిసిఎస్ఆర్ సినిమా థియేటర్ కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన సినిమా థియేటర్లలోని అగ్నిమాపక నివారణ ఏర్పాట్లు, పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సినిమా థియేటర్లో అగ్నిమాపక రక్షణ చర్యల్లో భాగంగా ఎన్ఓసి రెన్యువల్ కోసం యాజమాన్యం దరఖాస్తు చేసుకుందని, ఎన్ఓసి ఇవ్వడానికి ముందస్తు తనిఖీల కోసం తాము వచ్చామని అన్నారు. థియేటర్ యాజమాన్యం సినిమా థియేటర్ ఆధునికరించడంతో పాటు అగ్నిమాపక రక్షణ చర్యలు కూడా చక్కగా తీసుకున్నారని జిల్లా అగ్నిమాపక అధికారి సంతృప్తిని వ్యక్తం చేశారు. సినిమా థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల ప్రాణ రక్షణ కోసం అగ్నిమాపక రక్షణ చర్యలు, అనుమతులు చట్టపరంగా తప్పనిసరి అని అన్నారు.

## క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు: మంత్రి శ్రీనివాస్



**విజయనగరం, పతాకం న్యూస్:** క్రీడాకారులకు ఉజ్వలమైన భవిష్యత్తును అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ క్రీడా మైదానంలో ఏపీ ఐదో తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడాకారులకు ఉద్యో గాల్లో 3 శాతం కోటా ఇస్తోందని, ఇటీవల డీఎస్సీలో 420 మందికి ఈ కోటాలో ఉద్యోగాలు అందాయని తెలి పారు. జిల్లా క్రీడా అధికారి వెంకటే శ్వరరావు, జిల్లా ఒలింపిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పురుషోత్తం, తైక్వాండో అధ్యక్షుడు గురాన అయ్యలు, గౌర అధ్యక్షుడు సుభాష్ చంద్రబోష్, అసోసియేషన్ కార్యదర్శి శ్రీహరి, అచ్చుంనాయుడు, కె.గోపాల్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగిస్తాం



**అనంతపురం, పతాకం న్యూస్:** నార్పల మండలం బి.పప్పూరు సత్యసాయి మంచినీటి పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమ్మె బుధ వారంతో రెండవ రోజుకు చేరుకుంది. కార్మికులు నీటి పథకం ముందు కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. గత ఐదు నెలలుగా వేతనాలు అందక, కుటుంబాలు గడవక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. నీటి పథకానికి ప్రభుత్వం బడ్జెట్ కేటాయించకపోవడం దుర్మార్గం అన్నారు. అదే విధంగా బోర్డు ఆధీనంలో సవ్యంగా నడుస్తున్న నీటి పథకాన్ని జిల్లా పరిషత్ లో విలీనం చేసే ప్రక్రియ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో పలమార్లు కార్మిక సంఘాల నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కరించలేదన్నారు. కార్మికులు గత్యంతరం లేని పరిస్థితుల్లో నిరవధిక సమ్మె చేపట్టినట్లు కార్మిక సంఘం నాయకులు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్లను పరిష్కరించకుంటే ప్రజా సంఘాలతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శంకరాంజనేయులు, లింగానాయుడు, ప్రభాకర్, హనుమంతు, అంకన్న, శ్రీరాములు, ఈశ్వరయ్య, పుల్లనాయుడు, రమేష్, చంద్రమోహన్, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# డయాబెటిస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి..!

షుగర్ వ్యాధి.. దాని పేరులోనే తీపిదనం ఉంది. కానీ ఇది తియ్యటి విషంలా మనిషి ప్రాణాలను తోడేస్తుంది. ఎందుకంటే ఈ వ్యాధి ప్రారంభం నుంచి తీవ్రమయ్యే వరకు శరీరంలో ఎలాంటి ఇబ్బందులు అనిపించవు. ఫలితంగా వ్యాధిని గుర్తించే వీలు ఉండదు. ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే రోగం బయటపడుతుంది. అంటే రోగికి ఏదైనా తీవ్రమైన అనారోగ్య సమస్య వచ్చినప్పుడు గానీ, లేదా శస్త్రచికిత్సలు చేసే సమయంలో గానీ షుగర్ ఉన్నట్లుగా తెలిసొస్తుంది. అంటే వ్యాధి బయటపడే సమయానికి జరగరాని నష్టం జరిగిపోతుందన్నమాట. అందుకే దీనిని వైద్య పరిభాషలో స్వీట్ పాయిజన్‌గా పరిగణిస్తారు. అసలు మధుమేహం అంటే ఏంటి? అది ఎందుకు వస్తుంది? మధుమేహం వల్ల కలిగే అనర్థాలు, అది రాకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయించాల్సిన చికిత్స తదితర అంశాలపై తెలుసుకుందాం. ప్రస్తుతం షుగర్ వ్యాధి చాలామందిలో సర్వసాధార ణమైపోయింది. వ్యాధి ఉన్నట్లు తెలియక పోవడం వల్ల ఎందరో రోగులు మొదటి మూడు దశలు దాటి డేంజర్ జోన్‌లోకి వచ్చేస్తున్నారు. ఈ రుగ్మతను ప్రారంభ దశలో గుర్తించగలిగితే.. దానిని నియంత్రించవచ్చు. అంతేకాకుండా వ్యాధి వచ్చే అవకాశాలను ముందుగానే అంచనావేసి, వ్యాధి రాకుండా అరికట్టవచ్చు. కానీ, 80 శాతం మంది రోగులు మూడు దశల తర్వాతే వ్యాధి ఉన్నట్లు తెలుసుకొని ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా మధుమేహానికి మనదేశం ప్రపంచ రాజధానిగా మారింది. అవగాహన లేమి, పాశ్చాత్య ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవన శైలి తదితర కారణాలతో రోజురోజుకూ డయాబెటిస్ బాధితుల సంఖ్య పెరిగిపోతున్నది. మధుమేహం అనేది మన శరీరంలో మూడు రకాల పదార్థాలు పెరగడం వల్ల వస్తుంది. అవి గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్. వీటినే సాధారణ చక్కెరలుగా పిలుస్తారు. ఈ పదార్థాలు మనం తినే ఆహారంలో ఉండి తీపిదనాన్ని అందిస్తాయి. సాధారణంగా శరీరం పలు రకాల సంక్లిష్ట పిండి పదార్థాలను గ్లూకోజ్‌గా మారుస్తుంది. అయితే రక్తంలో ఉండే గ్లూకోజ్ స్థాయి పెరగడంతో 'ప్యాంక్రియాటిక్ బీటా' కణాలు ఇన్సులిన్‌ను విడుదల చేస్తాయి. విడుదలైన ఇన్సులిన్ సమక్షంలో బీటా కణాలు శక్తిని ఉత్పన్నం చేయడానికి గ్లూకోజ్‌ను వినియోగించుకుంటాయి. ఇక ఫ్రక్టోజ్ విషయానికి వస్తే ఇది పండ్లలో, తీపి పానీయాలు, చల్లని పానీయాలలో లభిస్తుంది. ఫ్రక్టోజ్ వల్ల ఊబకాయం, కాలేయంలో కొవ్వు, ఇన్సులిన్ నిల్వలు పెరుగుతాయి. సుక్రోజ్ మనం వినియోగించే సాధారణ చక్కెర. ఇది చెరుకు నుంచి తయారవుతుంది. ఇందులో గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లు ఉంటాయి. ఈ మూడు పదార్థాలు ఒక గ్రాముకు సమాన మోతాదులో క్యాలరీలను అంటే శక్తిని విడుదల చేస్తాయి. శరీరంలో అధికంగా శక్తి విడుదల కావడంతో అది కొవ్వుగా మారి పేరుకుపోతుంది. ఫలితంగా శరీరంలోని ప్రధాన భాగాలైన గుండె, కిడ్నీలతో పాటు కండరాలకు రక్తం సరఫరా సన్నగిల్లుతుంది. అంతే కాకుండా కొవ్వు పెరిగిపోవడంతో ఊబకాయం కూడా వచ్చేస్తుంది. శరీరంలో తీపి పదార్థాల వల్ల అధికశక్తి విడుదల అవుతున్నందున ఈ వ్యాధిని చక్కెర వ్యాధి లేదా మధుమేహ వ్యాధి అని పిలుస్తారు. ప్రధానంగా డయాబెటిస్ రెండు రకాలు. అందులో ఒకటి టైప్-1 డయాబెటిస్, రెండోది టైప్-2 డయాబెటిస్. ఎక్కువ మందిలో కనిపించేది టైప్-2 డయాబెటిసే. హార్మోన్లలో మార్పుల వల్ల కొంతమంది గర్భిణుల్లో షుగర్ స్థాయులు పెరిగే అవకాశాలు ఉంటాయి. ఈ విధంగా గర్భధారణ సమయంలో డయాబెటిస్ రావడాన్ని జస్టేషనల్ డయాబెటిస్ అంటారు.



**టైప్-1 డయాబెటిస్:** ఇది ఒక ఆటోఇమ్యూన్ వ్యాధి. అంటే రోగి శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ ప్యాంక్రియాస్‌లోని ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలపై పొరపాటున దాడి చేసి, వాటిని నాశనం చేస్తుంది. దీంతో ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గిపోయి శరీరంలో చక్కెర స్థాయులు పెరిగిపోతాయి. టైప్-1 డయాబెటిస్‌కు కచ్చితమైన కారణాలు చెప్పలేం. జెనెటికల్‌గా కానీ, కొన్ని రకాల ఇన్‌ఫెక్షన్ల కారణంగా కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశం లేకపోలేదు.

**టైప్-2 డయాబెటిస్:** ప్రస్తుతం ఉన్న డయాబెటిస్ రోగుల్లో 90 శాతం మంది టైప్-2 బాధితులే. జీవన విధానం, ఆహారపు అలవాట్ల కారణంగానే దీని బారినపడుతున్నారు. ప్యాంక్రియాస్ తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేనప్పుడు లేదా ఉత్పత్తి అయిన ఇన్సులిన్ సమగ్రంగా వినియోగం కాకపోవడం వల్ల టైప్-2 డయాబెటిస్ వస్తుంది. అంతేకాకుండా ఊబకాయం వల్ల కూడా ఇది సంభవిస్తుంది. దీనివల్ల చిన్న రక్తనాళాలు, పెద్ద రక్తనాళాలు ప్రభావితం అవుతున్నాయి. మన భారతీయులకు ఇన్సులిన్ రెసిస్టెన్స్ అధికంగా ఉంటుంది. టైప్-2 డయాబెటిస్ కారణంగా సెంట్రల్ ఒబేసిటీ అధికంగా వస్తుంది. అంటే పొట్ట వద్ద ఎక్కువగా కొవ్వు పెరుగుతుంది.

# ఏకలవ్యలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

## 20వ తేదీతో ముగియనున్న గడువు



**చింతపల్లి, పతాకం న్యూస్:** ఆదివాసీ విద్యార్థులకు ఇంటర్మీడియట్‌లో కార్పొరేటు స్థాయి విద్యను అందించేందుకు గిరిజన సంక్షేమశాఖ గురుకులం, ఏకలవ్య ఆదర్శ నివాసానుబంధ కళాశాలలు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాయి. ఈ నెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. విద్యార్థులకు రెండేళ్ల పాటు ఉచిత విద్య, భోజన వసతి కల్పించడంతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో పోటీ పరీక్షలకు అవసరమైన కోచింగ్ అందిస్తున్నారు. ప్రభుత్వం ఏడాదికి ఒక విద్యార్థిపై రూ.1.4 లక్షల నుంచి రూ.1.8 లక్షల వరకు ఖర్చు చేస్తున్నది. గురుకులం, ఈఎంఆర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తుండడంతో సీట్లకు డిమాండ్ పెరిగింది. జిల్లాలోని పదకొండు మండలాల్లో ఏపీటీడబ్ల్యూ గురుకులం కళాశాలలు బాలికలకు మూడు(అరకు, పాడేరు, జీకేవీధి), బాలురకు ఐదు(అరకు, చింతపల్లి, జి.మాడుగుల, కొయ్యూరు, పెదబయలు) ఉన్నాయి. ప్రతి మండలంలో ఒక ఈఎంఆర్ కళాశాల ఉంది. ఏపీటీడబ్ల్యూ గురుకులం కళాశాలల్లో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ, ఎంఈసీ, హెచ్ఈసీ గ్రూపులతో పాటు చింతపల్లి గురుకుల కళాశాలలో బాలురకు అదనంగా ఒకేషనల్ కోర్సు అకౌంట్స్ అండ్ ట్యాక్స్(ఏఎన్‌టీ), పాడేరు గురుకుల కళాశాలలో బాలికలకు కంప్యూటర్ గ్రాఫిక్స్ అండ్ యానిమేషన్(సీడీఏ) కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఈఎంఆర్ కళాశాలలో ప్లస్‌టూ సీబీఎస్ఈ సిలబస్‌తో కూడిన ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈజీ గ్రూప్‌లు ఉన్నాయి. గురుకుల కళాశాలలో ఒక్కొక్క గ్రూపులో 40 సీట్లు, ఈఎంఆర్ కళాశాలలో ఒక గ్రూపునకు 30 సీట్లు ఉన్నాయి. ఈఎంఆర్ కళాశాలలో స్థానిక పాఠశాలలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సీట్లు కేటాయించగా, మిగిలిన సీట్లు ఇతర విద్యార్థులకు పదవ తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా కేటాయిస్తారు. ఏపీటీడబ్ల్యూ గురుకుల కళాశాలల్లోనూ దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు పదవ తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా కౌన్సెలింగ్ పద్ధతిలో సీట్లు కేటాయిస్తారు. జిల్లాలో పదకొండు మండలాలకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే ఏపీ టీడబ్ల్యూ గురుకుల కళాశాలలు, ఈఎంఆర్ కళాశాలల్లో ప్రవేశాలు పొందేందుకు అర్హులు. విద్యార్థి కుటుంబ వార్షిక ఆదాయం రూ.లక్ష మించి ఉండరాదు. తెల్లరేషన్ కార్డు కలిగి ఉండాలి. ఏపీటీడబ్ల్యూ గురుకుల కళాశాల, ఈఎంఆర్ కళాశాలల్లో ఒక గ్రూపులో ఎస్సీ, బీసీ, ఓసీకి ఒక్కొక్క సీటు కేటాయిస్తారు. గురుకుల కళాశాలలో ఏజెన్సీ ఉద్యోగి పిల్లలకు ఒక సీటు ఉంటుంది. ఏపీటీడబ్ల్యూ గురుకుల కళాశాలల్లో ప్రవేశాలు పొందేందుకు విద్యార్థినీ, విద్యార్థులు గురుకులం వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

ఈఎంఆర్ ప్రవేశాలకు సంబంధిత కళాశాలకు నేరుగా వెళ్లి ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. గురుకుల కళాశాలలో ఆన్‌లైన్ దరఖాస్తు చేసేందుకు విద్యార్థులు పదవ తరగతి హాల్ టికెట్, మార్కుల మెమో, ఆధార్ కార్డు, కులం, ఆదాయం ధ్రువపత్రాలు, రేషన్ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, సంతకం అప్‌లోడ్ చేయాలి. ఈఎంఆర్ కళాశాలకు దరఖాస్తు సంబంధిత పత్రాలు జతపర్చాల్సి వుంటుంది. ఏపీటీడబ్ల్యూ గురుకులం, ఈఎంఆర్ కళాశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యాబోధన అందిస్తారు. తరగతి గదిలో డెస్కులు, వసతి గృహాల్లో బంకర్ బెడ్లు ఉన్నాయి. రోజూ ప్రత్యేక మెనూ ఆధారంగా అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు, సాయంత్రం స్నాక్స్ అందిస్తున్నారు. విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు, టవల్, బ్లాంకెట్, బెడ్‌షీట్, షూ పంపిణీ చేస్తారు. విద్యార్థులకు విశాలమైన క్రీడా మైదానం, లైబ్రరీలు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులకు నీట్, జేఈఈ మెయిన్స్, ఎంసెట్ కోచింగ్ ఇస్తున్నారు.

## బీజేపీలో ప్రతి ఆరవ ఎంపీ ఓటు చోరీతోనే గెలిచారు : రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ బుధవారం బిజెపిపై తీవ్ర విమర్శలు చేశారు. బిజెపి ఎంపీలు ఓట్ల చోరీతోనే గెలిచి పార్లమెంటుకి వెళ్లారని ఆయన ఆరోపించారు. బిజెపిలోని ప్రతి ఆరవ ఎంపి ఓట్ల చోరీతోనే ఎన్నికల్లో గెలిచారని రాహుల్ విమర్శించారు. 'ఓట్ల దొంగతనం ద్వారా కొన్నిసార్లు వ్యక్తిగత సీట్లను, మరికొన్నిసార్లు ఏకంగా ప్రభుత్వాన్నే దొంగిలిస్తారు. లోక్‌సభలో ఉన్న 240 బిజెపి ఎంపీల్లో దాదాపు ప్రతి ఆరవ ఎంపి ఓటు చోరీ ద్వారా సీటు దక్కించుకున్నారు' అని రాహుల్ ఎక్స్‌లో పోస్టు పేర్కొన్నారు. కాగా, అలాంటి ఓటు చోరీకి పాల్పడే వారిని గుర్తించడం కష్టమేమీ కాదు. బిజెపి పరిభాషలో చెప్పాలంటే వారిని 'ఘుస్పేథియా' (చొరబాటు దారులు) అని పిలవాలా? ఉదాహరణకు హర్యానా సంగతేంటి? అక్కడ మొత్తం ప్రభుత్వమే ఒక 'ఘుస్పేథియా'. ఓటర్ల జాబితాలను, ఎన్నికల ప్రక్రియను వక్రీకరించడానికి వారు తమ గుప్పిట్లో ఉంచుకునే, తమకు అనుకూలంగా మలచుకునే సంస్థలే స్వయంగా 'రిమోట్ కంట్రోల్' చేస్తున్నాయి. వారి (బిజెపి నేతలు) అసలు భయం సత్యమే. ఎందుకంటే, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే, వారు ఈ రోజు 140 సీట్లు కూడా గెలుచుకోలేరు అని రాహుల్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## ఇరాన్‌లో భారీ అగ్నిప్రమాదం.. 8 మంది మృతి

**ఇరాన్, పతాకం న్యూస్:** టెహ్రాన్ సమీపంలో ఉన్న ఒక షాపింగ్ మాల్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ఎనిమిది మంది మరణించగా, 36 మంది గాయపడినట్లు ప్రభుత్వ టీవీ వెల్లడించింది. టెహ్రాన్ ప్రావిన్స్‌లోని అండిషే పట్టణంలో ఉన్న అర్ఘవాన్ షాపింగ్ సెంటర్ లో మంగళవారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదని, అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఐఆర్ఐబి తెలిపింది. బహుళ అంతస్తుల భవనం నుంచి నల్లటి పొగలు ఎగిసిపడుతున్న దృశ్యాలు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు చేసిన ప్రయత్నాలు వీడియోల్లో కనిపించాయి. భవనం క్లాడింగ్ మండే స్వభావం కలిగి ఉండటం వల్ల మంటలు వేగంగా వ్యాపించినట్లు స్థానిక అగ్నిమాపక శాఖ తెలిపిందని మిజాన్ న్యూస్ ఏజెన్సీవెల్లడించింది. గంటల పాటు శ్రమించిన అగ్నిమాపక సిబ్బంది చివరకు మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనకు అమెరికాతో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు సంబంధం ఉందా అన్నది ఇప్పటికీ స్పష్టంగా తెలియరాలేదు.




## ఐపీఎల్ 2026: ప్లే ఆఫ్స్ వేదికలు ప్రకటించిన బీసీసీఐ.. ఫైనల్ మ్యాచ్ ఎక్కడంటే?



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. ఇప్పటికే సగానికి పైగా మ్యాచ్‌లు ముగిశాయి. ఈ నేపథ్యంలో ఈ సీజన్‌కు సంబంధించి ప్లే ఆఫ్స్ మ్యాచ్‌ల వేదికలను బీసీసీఐ బుధవారం అధికారికంగా ప్రకటించింది. దీంతోపాటు ఫైనల్ పోరుకు బెంగళూరు కాకుండా.. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌ను వేదికగా చేస్తూ ప్రకటన విడుదల చేసింది. దీంతో ఫైనల్ మ్యాచ్ వేదికపై కొనసాగుతోన్న అనిశ్చితికి బ్రేక్ పడినట్లు అయింది. ఈసారి దక్షిణ భారతంలో ఒక్క నాకౌట్ మ్యాచ్ నిర్వహణకు కూడా అవకాశం లేకుండా పోయింది. ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లకు రెండు వేదికలను మాత్రమే బీసీసీఐ కేటాయించింది. మే 24తో లీగ్ స్టేజ్ మ్యాచ్‌లు ముగియనున్నాయి. 'ఫైనల్ పోరుకు తొలుత బెంగళూరును నిర్ణయించారు. అయితే మా నిర్దేశిత మార్గదర్శకాలు, నిబంధనల పరిధికి లోబడేలా లోకల్ అసోసియేషన్, అధికారుల రిక్వైర్‌మెంట్స్ లేకపోవడంతో వేదికను అహ్మదాబాద్‌కు మార్చడం జరిగింది' అని బీసీసీఐ పేర్కొంది. లీగ్ స్టేజ్ ముగిసే సరికి పాయింట్ల పట్టికలో టాప్ 4లో ఉన్న జట్లు ప్లే ఆఫ్స్‌లో తలపడతాయి. తొలి రెండు స్థానాల్లోని జట్లు మొదటి క్వాలిఫయర్ ఆడతాయి. అందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఓడిన టీమ్‌కు మరో అవకాశం ఉంటుంది. మూడు, నాలుగు స్థానాల్లో ఉండే జట్లు ఎలిమినేటర్‌లో తలపడతాయి. అందులో గెలిచిన జట్టు రెండో క్వాలిఫయర్‌కు అర్హత సాధిస్తుంది. క్వాలిఫయర్ 1లో ఓడిన జట్టుతో ఎలిమినేటర్ విజేత ఢీ కొడుతుంది. ఇందులో గెలిచిన జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. అక్కడ ఎవరైతే విజయం సాధిస్తారో ఐపీఎల్ 2026 కప్పు వారి సొంతమవుతుంది.

**షెడ్యూల్:** క్వాలిఫయర్ 1: ధర్మశాల వేదికగా మే 26న, ఎలిమినేటర్: చండీగఢ్ వేదికగా మే 27న, క్వాలిఫయర్ 2: చండీగఢ్ వేదికగా మే 29న, ఫైనల్: అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా మే 31న.

## రాణించిన సంజూ శాంసన్ ..

# ఢిల్లీపై చెన్నై సూపర్ కింగ్స్ విజయం



సీజన్ ఆరంభంలో తడబడిన చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుతం నిలకడైన ఆటతీరుతో ఆకట్టుకుంటోంది. బౌలర్లు విశేషంగా రాణించిన చోట.. స్టార్ ఓపెనర్ సంజూ శాంసన్ (52 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్సర్లతో 87 నాటౌట్) అద్భుత బ్యాటింగ్‌తో తుదికంటా నిలిచాడు. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సీఎస్‌కే 8 వికెట్లతో ఘన విజయం సాధించింది. మంగళవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా ఢిల్లీ 20 ఓవర్లలో 7 వికెట్లకు 155 పరుగులు చేసింది. సమీర్ రిజ్వీ (24 బంతుల్లో 4 సిక్సర్లతో 40 నాటౌట్), స్టబ్స్ (31 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సర్లతో 38) రాణించారు. నూర్‌కు 2 వికెట్లు దక్కాయి. ఛేదనలో చెన్నై 17.3 ఓవర్లలో 2 వికెట్లకు 159 పరుగులు చేసి గెలిచింది. సంజూకు కార్తీక్ శర్మ (31 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 41 నాటౌట్) సహకరించాడు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా శాంసన్ నిలిచాడు. ఓ మాదిరి ఛేదనలో చెన్నై ఓపెనర్ సంజూ శాంసన్ నిలకడను చూపాడు. బంతి బ్యాట్‌పైకి రావడం కష్టంగా మారినా క్రీజులో ఓపిగ్గా నిలిచాడు. కుదురుకునేందుకు కాస్త సమయం తీసుకున్నాక.. ఎదురుదాడికి దిగడంతో ఢిల్లీకి నిరాశ తప్పలేదు. యువ బ్యాటర్ కార్తీక్ శర్మ మరోసారి ఆకట్టుకుని సంజూతో శతక భాగస్వామ్యం అందించాడు. ఆరంభంలో ఢిల్లీ బౌలర్లు కట్టడి చేయడంతో చెన్నై ఇన్నింగ్స్ నిదానంగానే సాగింది. ఓపెనర్ రుతురాజ్ (6)ను పేసర్ ఎన్‌గిడి అవుట్ చేయగా, ఉర్విల్ (17) రెండు సిక్సర్లతో పవర్‌ప్లేలో జట్టు 44/1తో ఫర్వాలేదనిపించింది. స్పిన్నర్ అక్షర్ బౌల్డ్ చేయడంతో ఉర్విల్ వెనుదిరిగాడు. కానీ ఏడో ఓవర్ నుంచి శాంసన్-కార్తీక్ జోడీ క్రీజులో పాతుకుపోయింది. శాంసన్ అడపాదడపా బౌండరీలతో స్కోరులో వేగం పెంచాడు. కుల్దీప్ వేసిన ఇన్నింగ్స్ 12వ ఓవర్‌లో 6,6,4తో 32 బంతుల్లో తను హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. స్టార్క్ ఓవర్‌లోనూ శాంసన్ రెండు ఫోర్లతో ఆకట్టుకోవడంతో 13వ ఓవర్‌లో స్కోరు వంద దాటింది. పేసర్ నటరాజన్ ఓవర్‌లో మరింత చెలరేగిన సంజూ 6,6,4తో 20 పరుగులు అందించాడు. అటు కార్తీక్ 6,4తో మరో 15 బంతులుండగానే మ్యాచ్‌ను ముగించాడు. ఇద్దరి మధ్య మూడో వికెట్‌కు అజేయంగా 114 పరుగులు జత చేరడం విశేషం. టాస్ గెలిచిన ఢిల్లీ బ్యాటింగ్ తీసుకున్నప్పటికీ ఇన్నింగ్స్ మాత్రం నత్తనడకన సాగింది. దీనికి తోడు చెన్నై స్పిన్నర్ల ధాటికి ఆరంభం నుంచే వికెట్లను కూడా కోల్పోయింది. టాప్-4 బ్యాటర్లు రెండంకెల స్కోర్లు సాధించినా ఏ ఒక్కరూ 20 పరుగులు చేయలేకపోయారు. కెప్టెన్ అక్షర్ (2) పేలవ ఫామ్ మరోసారి కొనసాగించాడు. ఈ స్థితిలో స్టబ్స్, రిజ్వీ అండగా నిలిచి జట్టుకు గౌరవప్రదమైన స్కోరునందించారు. పవర్‌ప్లేలో కేవలం 37 పరుగులే చేసిన ఢిల్లీ.. ఓపెనర్లు నిస్సాంక (19), రాహుల్ (12) వికెట్లను కోల్పోయింది. ఇక స్పిన్నర్ నూర్ తన వరుస ఓవర్లలో కరుణ్ నాయర్ (13), నితీశ్ రాణా(15)లను వెనక్కి పంపగా.. అక్షర్ పోరాటం ఆరు బంతులకే ముగిసింది. దీంతో ఢిల్లీ 69 పరుగులకే 5 వికెట్లు చేజార్చుకుంది. అప్పటికి మరో 9 ఓవర్లు మిగిలి ఉన్నాయి. పిచ్‌పై రన్స్ సాధించడం కష్టం కావడంతో స్టబ్స్, ఇంపాక్ట్ ప్లేయర్ రిజ్వీ ఓపికగా ఆడారు. వికెట్ కాపాడుకుంటూనే అడపాదడపా బౌండరీలపై దృష్టి సారించారు. 11వ ఓవర్‌లో స్టబ్స్ క్యాచ్‌ను నూర్ వదిలేయడం కలిసివచ్చింది. 18వ ఓవర్‌లో రిజ్వీ రెండు సిక్సర్లతో బ్యాట్ ఝుళిపించాడు.




# 'జననాయగన్' సినిమాకు తొలగనున్న అడ్డంకులు!



తమిళనాడు ఎన్నికల్లో రాజకీయ ప్రభంజనం సృష్టిం చిన దళపతి విజయ్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించబోతున్నారు. ఆయన నటించిన చివరి చిత్రం 'జననాయగన్' విడుదలకు ఎలాంటి అడ్డంకులు ఉండకపోచ్చు. సినిమా ఈ ఏడాది సంక్రాంతికి విడుదల కావాల్సింది. అనేక ఆటంకాలతో వాయిదా పడింది. సెన్సార్ సమస్యలు చుట్టుముట్టాయి. బోర్డు సూచనలతో కొన్ని సన్నివేశాలు తొలగించినప్పటికీ సర్టిఫికెట్ జారీలో తీవ్ర జాప్యం జరిగింది. దీంతో మేకర్స్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. మరోవైపు ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలు ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమయ్యాయి. ఓటీటీ బిజినెస్ చేజారిపోయింది. ఒకవైపు ఈ ఆటంకాలను అధిగమించే ప్రయత్నంలో చిత్రబృందం ఉంటే.. మరోవైపు ఎన్నికలు సమీపించాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో సినిమా రిలీజ్‌కు బ్రేక్ పడింది. దాంతో విజయ్ బృందం మొత్తం ఎన్నికల ప్రచారంలో బిజీ అయ్యింది. ఇప్పుడు ఎన్నికలు పూర్తయ్యాయి. పరిస్థితులు కూడా అనుకూలంగా మారిపోయాయి. సినిమా విడుదలకు మార్గం సులువైంది. ఏది జరిగినా మన మంచికే అన్నట్లు.. తమిళనాడులో ఏమోగానీ.. తెలుగు రాష్ట్రాల్లో గనుక సంక్రాంతికి ఈ సినిమా రిలీజ్ అయి ఉంటే ప్రేక్షకులు పెద్దగా పట్టించుకునేవారు కాదేమో. ఆ సమయంలో 'ది రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్ గారు' వంటి భారీ చిత్రాలు విడుదలయ్యాయి. ఈ చిత్రాలతో 'జననాయగన్' పోటీ పడాల్సి వచ్చేది. ఒకవేళ పోటీకి సిద్ధపడ్డా.. సరిపడా థియేటర్లు దొరికేవి కావు. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ఈ వేసవికి భారీ చిత్రాలేవీ రావడం లేదు. కావలసినన్ని థియేటర్లు కూడా అందుబాటులో ఉంటాయి. ఇప్పుడు గనుక విడుదలయితే అటు తమిళనాడులో, ఇటు తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లు కిక్కిరిసిపోవడం ఖాయమని, బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల సునామీ తప్పదని విజయ్ అభిమానులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు ఈ సినిమాతో భారీ నష్టాలు తప్పవేమోనని భావించిన నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ ఇప్పుడు హాయిగా ఊపిరి పీల్చుకుంటోంది. 'జననాయగన్'కు మార్గం సుగమం కావడంతో దర్శకనిర్మాతలు విజయ్‌కు అభినందనలు తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. సినిమా టైటిల్ కార్డును మార్చాలంటూ చిత్రబృందానికి విజయ్ అభిమానులు రిక్వెస్టు చేశారు.

# 22న థియేటర్లలోకి రానున్న 'అగ్లీ స్టోరీ'



'చిన్నారి పెళ్లికూతురు', 'ససురాల్ సిమర్ కా' వంటి సీరియల్స్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు పొంది, ఉయ్యాల జంపాల వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి.. అవికా గోర్. ఆమె ప్రధాన పాత్రలో నటించిన తాజా తెలుగు చిత్రం 'అగ్లీ స్టోరీ'. తాజాగా ఈ చిత్రం గురించి అవికా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ సినిమా విషపూరిత (టాక్సిక్) ప్రేమకథలను గ్లామర్‌గా చూపించబోదని, వాటి వాస్తవ పరిణామాలను మాత్రమే ఆవిష్కరిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అవికా గోర్ మాట్లాడుతూ, "టాక్సిక్ బంధాలను ఆకర్షణీయంగా చూపించే ఉద్దేశం మాకు లేదు. అలాంటి సంబంధాలు ఒక వ్యక్తిపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వాస్తవికంగా చూపించాలనుకున్నాం. అందుకే దానివల్ల కలిగే అసౌకర్యం, గందరగోళం, భావోద్వేగ నష్టం వంటి పర్యవసనాలపైనే దృష్టి సారించాం. పైకి అది అభిరుచిలా కనిపించినా, అది ఆరోగ్యకరం కాదనే సత్యాన్ని మా కథ చెబుతుంది" అని వివరించారు.

కథ చెప్పడంలో ప్రేక్షకులకు నిజాయతీగా ఉండటమే నటిగా తన బాధ్యత అని ఆమె అన్నారు. "ప్రేక్షకులకు అబద్ధం చెప్పకూడదు. ఈ కథ ఆ పని చేయదని నేను నమ్ముతున్నాను" అని అవికా తెలిపారు.

ప్రణవ్ స్వరూప్ రచన, దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ థ్రిల్లర్ మే 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. రియా జియా ప్రొడక్షన్స్ పతాకంపై సిహెచ్ సుభాషిణి, కొండా లక్ష్మణ్ నిర్మించిన ఈ చిత్రంలో రవితేజ మహాదాస్యం, శివాజీ రాజా, ప్రజ్ఞా నయన్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందించగా, శ్రీ సాయి కుమార్ దార సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు.

## 'మైసా' కీలక షెడ్యూల్ పూర్తి..
# గిరిజన యువతిగా రష్మిక!



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన రాబోయే చిత్రం 'మైసా'కు సంబంధించి కీలక షెడ్యూల్ పూర్తి చేశారు. రవీంద్ర పుల్లే దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం కేరళలో జరిగిన సుదీర్ఘ షెడ్యూల్ తాజాగా ముగిసింది. ఈ విషయాన్ని రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. తన టీమ్‌తో కలిసి దిగిన ఒక చిన్న వీడియోను పోస్ట్ చేసి, ప్రాజెక్ట్ కోసం కష్టపడి పనిచేస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమాలో రష్మిక మొదటిసారిగా ఒక గిరిజన గోండు యువతి పాత్రలో కనిపించనున్నారు. ఇందులోని హై-ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాల కోసం ఆమె థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నట్లు సమాచారం. అక్కడ రోజూ 8 గంటలకు పైగా కఠినమైన శిక్షణ పొందినట్లు తెలుస్తోంది. యాక్షన్-ప్యాక్డ్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు చిత్రబృందం పేర్కొంది. 'మైసా' చిత్రంలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేష్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాతో పాటు రష్మిక మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. షాహిద్ కపూర్, కృతి సనన్‌లతో కలిసి 'కాక్‌టెయిల్ 2'లో నటిస్తున్నారు. ఇది ఈ ఏడాది జూన్ 19న విడుదల కానుంది.




Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**